


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 100 - సోమవారం 24 నవంబర్ 2025 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 12 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## చరిత్ర సృష్టించిన భారత మహిళలు





- మహిళల అంధుల టీ20 ప్రపంచకప్ భారత్ కైవసం
- ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం
- టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా నిలిచిన భారత జట్టు
- ఫైనల్‌లో 44 పరుగులతో రాణించిన ఖులా షరీర్
- కొలంబో వేదికగా జరిగిన తుది పోరు

మిగతా 2

- సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందాం
- ముక్తిమార్గంతో కోట్ల మంది జీవితాలను శ్రీ సత్యసాయి బాబా ప్రభావితం చేశారు
- దైవం మానుష రూపేణ అన్నట్టుగా సత్యసాయి సేవలందించారు
- సత్యసాయి బాబా స్థాపించిన ట్రస్ట్‌తో సేవలకు రూపం
- సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మంత్రి నారా లోకేష్, పలువురు ప్రముఖులు



# వసుధైక కుటుంబం.. భారతీయులకు మూలం



**పుట్టపర్తి, నవంబర్ 23 (మనసులో మాట ):** సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తిమార్గంతో కోట్ల మంది జీవితాలను శ్రీ సత్యసాయి బాబా ప్రభావితం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 86 ఏళ్ల పాటు ఈ పవిత్ర నేలపై తన జీవన ప్రయాణాన్ని సాగించి ఆయన సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించి జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించారని తెలిపారు. సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకుని ఆదివారం పుట్టపర్తిలో శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....'1926 నవంబర్ 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి ఈ పుణ్యభూమిలో ఒకలక్ష్యం కోసం అవతరించారు. 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవ చింతన కలిగిన వ్యక్తిగా వ్యవహరించేవారు. 14 ఏళ్ల వయసులోనే సత్యనారాయణ రాజుగా ఉన్న పూర్వపు

మిగతా 2





### పుట్టపర్తిలో 74వ రోజు ప్రజాదర్బార్

- ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి నారా లోకేష్
- సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని హామీ


మిగతా 2

## చంద్రబాబు పాలనలో.. రైతులు సంక్షోభంలో..



మిగతా 2 లో...

- పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు
- దుబారా ఖర్చులకు కోట్లు కేటాయిస్తూ రైతులను విస్మరించారు
- ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటివి నిర్వీర్యం చేశారు
- ప్రభుత్వ వైఫల్యాలపై రైతులు కాలర్ పట్టుకునే రోజు వస్తుంది
- వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి



### ఆర్బీఐ కార్యాలయానికి 28న శంకుస్థాపన


**25 జాతీయ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకుల కొత్త భవనాలకు శంకుస్థాపన చేయనున్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్**

**అమరావతి (మనసులో మాట) నవంబర్ 23 :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయంతో సహా 25 జాతీయ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకుల కొత్త భవనాలకు ఈ నెల 28న శంకుస్థాపన చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని

మిగతా 2



### కొత్త జిల్లాలు, పేర్ల మార్పు.. ఎంత సాగితే అన్ని వివాదాలు !




**అమరావతి (మనసులో మాట) నవంబర్ 23 :** జగన్ హయాంలో అశాస్త్రీయంగా చేసిన జిల్లాల విభజను సరి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇందు కోసం కమిటీలను నియమించారు. కానీ ఇది లేనిపోని సమస్యలను తెచ్చుకోవడం అన్నట్లుగానే సాగుతోంది. జిల్లాలను పునరుద్ధరణ వ్యవస్థీకరించడం, కొత్త జిల్లాలు, పేరు మార్పులపై కొత్తగా వస్తున్న డిమాండ్లు, వివాదాలు రాజకీయ, సామాజిక చర్చనీయాంశాలుగా మారుతున్నాయి. చంద్రబాబు మార్కాపురం నుంచి జిల్లా కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. దర్శి, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలు ఇందులో ఉంటాయి. అన్నమయ్య జిల్లాలో మదనపల్లెకు పుంగనూరు, పీలేరు, తంబల్లపల్లె మండలాలు చేర్చాలని ప్రతిపాదన ఉంది. ఆదివాసీ ప్రాంతాల్లో రంపచోడవరం, చింతూరు మండలాలతో కొత్త జిల్లా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉంది. పోలవరం ముంపు ప్రాంతాలన్నింటితో ఓ జిల్లా ఏర్పాటు చేస్తామని గతంలో టీడీపీ హామీ ఇచ్చారు. ఒక అసెంబ్లీ నియోదకవర్గం ఒకే జిల్లాలో ఉండాలని, హెడ్‌క్వార్టర్లకు 125 కి.మీ. దూరం లేకుండా చూడాలన్న సూచనలు ఉన్నాయి. నూజివీడును ఏలూరు జిల్లా నుంచి ఎన్టీఆర్‌కు మార్చడం..

మిగతా 2

## భారత్ ఒక హిందూ దేశం



- దండయాత్రల రోజులు పోయాయి
- పౌరులందరూ ధర్మం, కర్తవ్యం, సేవ, త్యాగం వంటి విలువలను అలవరచుకోవాలి
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- భౌతిక సంపద పెరిగినా సమాజంలో నైతికత లోపించిందని వ్యాఖ్యలు
- సమస్యలకు భగవద్గీతలోనే పరిష్కారం ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్
- లక్నోలో జరిగిన కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో పాల్గొన్న భగవత్


మిగతా 2

### కొత్త కార్మిక కోడ్‌లు చారిత్రాత్మక సంస్కరణలు

- కార్మికుడు బలపడితే దేశం బలపడుతుంది
- కార్మికుడి ఇష్ట ప్రకారం 8 గంటలు లేదా 10 గంటల పని చేయవచ్చు
- కార్మికుల జీవన ప్రమాణాల పెంపు కోసం, భద్రత కోసం, గౌరవం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మంత్రి వాసంశెట్టి సుభాష్

మిగతా 2





### ఎంతో కుంగిపోయా..!

**- నటి హేమ ఆవేదన -**

హైదరాబాద్ (మనసులో మాట) **నవంబర్ 23 :** : రేవ్ పార్టీలో తనపై నమోదైన కేసును కొట్టివేశారని నటి హేమ చెప్పారు. నవంబర్ 3న తీర్పు వెలువడిదంటూ ఓ వీడియో రిలీజ్ చేశారు. 'తీర్పు కాపీ వచ్చాకే ఈ విషయాన్ని బయటకు వెల్లడించాలనుకున్నా. ఈ లోపు అమ్మ మరణించారు. రేవ్ పార్టీ గురించి మీడియాలో చూసి అమ్మ కుంగిపోయారు. నేను ఏ తప్పు చేయలేదని, ఫేక్ న్యూస్ వేయొద్దని కోరినా వినిపించుకోలేదు. నా పేరు వైరలవ్వడం అమ్మ తట్టుకోలేకపోయారు' అని కన్నీరు పెట్టుకున్నారు.



### చరిత్ర సృష్టించిన

# భారత మహిళలు

మొదటి పేజి తరువాయి...

**కొలంబో (మనసులో మాట) నవంబర్ 23 :** భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళల అంధుల టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుని సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కొలంబో వేదికగా జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. టోర్నమెంట్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా టైటిల్‌ను ముద్దాడింది. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు నేపాల్ బ్యాటర్లు తడబడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి నేపాల్ జట్టు 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు, కేవలం 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఖులా షరీర్ 27 బంతుల్లో 4 ఫోర్లతో అజేయంగా 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

నవంబర్ 11న ఢిల్లీలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్, నేపాల్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, శ్రీలంక, అమెరికా జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల తేడాతో గెలిచి భారత్ ఫైనల్‌కు చేరింది. ఈ చారిత్రక విజయం దేశంలో అంధుల క్రికెట్‌కు మరింత గుర్తింపు, ప్రోత్సాహం లభించడానికి మార్గం సుగమం చేస్తుందని అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజయ్, క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఆర్బీఐ కార్యాలయానికి

# 28న శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి... ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా మార్చే దిశగా కీలక మైలురాయిని సాధించబోతున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 28న అమరావతిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా 25 జాతీయ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకుల కొత్త భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం సిఆర్డీఏ ప్రధాన కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద జరుగుతుంది. అన్ని బ్యాంకులకు శంకుస్థాపన వేడుకలు ఒకేసారి జరుగుతాయి. సిఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సమావేశ వేదికను ఏర్పాటు చేశారు. ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు కోసం అక్టోబర్ 2025లో ఒక ఒప్పందంపై సంతకం చేశారు. మొత్తం 49.5 ఎకరాలు 11 సంస్థలకు, 12.66 ఎకరాలు బ్యాంకులు మరియు ప్రభుత్వ సంస్థల అధికారుల నివాసాలకు కేటాయించబడ్డాయి. ఇటీవలి సిఆర్డీఐ సమావేశాలలో, నాబార్డ్, ఎస్బీఐ, యూబీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ వంటి బ్యాంకులకు భూములు ఆమోదించబడ్డాయి. అమరావతిని ప్రపంచ స్థాయి ఆర్థిక కేంద్రంగా మార్చడంలో శంకుస్థాపన కార్యక్రమం కీలకం. బ్యాంకుల స్థాపనతో ఆర్థిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు జాతీయ సంస్థల విశ్వాసాన్ని చూపిస్తుంది. శంకుస్థాపన కార్యక్రమం గత నెలలో జరగాల్సి ఉంది, కానీ తుఫాను కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే.

### పుట్టపర్తిలో 74వ రోజు

# ప్రజాదర్బార్

మొదటి పేజి తరువాయి...

పుట్టపర్తి (మనసులో మాట ) : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టపర్తిలోని తన క్యాంప్ సైట్ లో ఉదయం 74వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి లోకేష్ ను కలిసేందుకు సామాన్య ప్రజలు, టీడీపీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్... ఆయా సమస్యలపై వారి నుంచి వినతులు స్వీకరించారు. వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రోద్బలంతో తనపై అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి అక్రమ కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం మలకవేముల గ్రామానికి చెందిన డి.లోకేష్ విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తున్న తాను.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నానని, సాయం అందించి అండగా నిలవాలని బుక్కపట్నంకు చెందిన గాజుల రామాంజనేయులు విన్నవించారు. సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి గ్రామంలో తాను కొనుగోలు చేసిన రెండున్నర సెంట్ల ఇంటి స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో హనుమంతరెడ్డి ఆక్రమించారని, విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని ముదిగుబ్బ మండలం మాకర్లకుంటపల్లికి చెందిన టి.నాగభూషణం మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఎంఏ బీఈడీ చదివిన తనకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ఎండోమెంట్ కార్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని పుట్టపర్తికి చెందిన ఎన్.జయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

## వసుధైక కుటుంబం..

# భారతీయులకు మూలం







మొదటి పేజి తరువాయి... నామాన్ని వదలుకుని సత్యసాయిగా సాక్షాత్కరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారు. శ్రీ సతస్యాయి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి నిలయంగా మార్చారు. మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి బాబా. సత్యసాయి శత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రశాంతి నిలయానికి 75 ఏళ్లు**

లవ్ ఆల్, సర్వ్ ఆల్వ్.. హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్ అని సత్యసాయి బోధించారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా సిద్ధాంతాలతో నూతన అధ్యాయం ప్రారంభించారని అన్నారు. '1960లో బాబా స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చింది. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారు. భగవాన్ మనోదర్శనం ద్వారా దేశ విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు. ఎవరూ పిలవకున్నా వారంతట వారే వచ్చి బాబా సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పేరు, పదవి ఉన్నా ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో లభిస్తుందని సీఎం చెప్పారు. సత్యసాయి బాబా లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్. శతజయంతితో పాటు ఈ రోజు మరో విశిష్టత ఉంది. ఈ ప్రశాంతి నిలయం నిర్మించి నేటికి 75 ఏళ్లు. ఆధ్యాత్మిక సంబరాలకు ఈ నిలయం వేదికైంది. భక్తుల బాధలకు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. మానవ సేవే మాధవ సేవగా భావించే బాబా... సత్యసాయి



సెంట్రల్ ట్రస్ట్ ద్వారా సేవలు మరింత విస్తరించారు. విద్య నుంచి వైద్యం వరకూ, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ దక్కేలా చేశారు. దేశ విదేశాల్లో ట్రస్టు ద్వారా సేవలందించారు. 102 సత్యాసాయి పాఠశాలల్లో 60 వేలమంది విద్యార్థులు చదవుకుంటున్నారు.. వారికి ఉచిత విద్య అందిస్తున్నారు. ట్రస్ట్ ఆస్పత్రుల ద్వారా 3 వేల మందికి ప్రతిరోజూ వైద్య సేవలు అందిస్తున్నారు. దాహార్తిని తీర్చడానికి రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 16 వందల గ్రామాల్లో 30 లక్షల మందికి పైగా నీరు అందిస్తున్నారు. చెన్నై డ్రికింగ్ మోడరేజేషన్‌కు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాలు, 2 వేల కేంద్రాల్లో విస్తరించింది. సత్యసాయి ఇంటర్నేషన్ ఆర్గనేజేషన్ 10 జోన్లుగా ప్రపంచ దేశాల్లో సాయి సిద్ధాంతాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోంది. చాలా గర్వపడుతున్నా... సత్యసాయికి ఈ రోజు 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉన్నారు. బాబా సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నా. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా అందరినీ ఇక్కడికి రప్పించారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం. సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## చంద్రబాబు పాలనలో..

# రైతులు సంక్షోభంలో..

మొదటి పేజి తరువాయి...

**అమరావతి ( మనసులో మాట) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారి బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రికార్డు స్థాయిలో పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పంటలను తామే ట్రాక్టర్లతో దున్నేసుకునే దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జగన్ ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. "చంద్రబాబు గారూ, మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా.. మీకోసం' పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి" అని జగన్ నిలదీశారు. ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందంటూ జగన్ తీవ్రంగా స్పందించారు. "మీరు తిరగడానికి మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, మీ విదేశీ పర్యటనలు, రాజకీయ కక్ష సాధింపు కేసుల కోసం లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే ఎల్లో మీడియాకు కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు గానీ, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రావడం లేదు" అని ఆయన ఆరోపించారు. పది వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పది మంది కలెక్టర్లకు ఫోన్ చేసి ధరల స్థిరీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఎందుకు ఆదేశించలేకపోయారని ప్రశ్నించారు. ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తితో పాటు గతంలో కందులు, మినుములు, మిర్చి, పొగాకు, ఉల్లి, మామిడి వంటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని జగన్ విమర్శించారు. "ఈ 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి విపత్తులు వస్తే ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతుల పక్షాన మేము పోరాడితే మాపై ఎదురుదాడి చేస్తూ, అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మిర్చి, మామిడి రైతుల విషయంలో చేసిన హడావుడి ప్రకటనలు ఆచరణలో ఏమయ్యాయి?" అని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసాలను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? ఎన్నికల్లో 'అన్నదాతా సుఖీభవ' కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, రెండేళ్లకు ఇచ్చింది కేవలం రూ.10 వేలు మాత్రమే. ఆర్బీకేలు, ఇ-క్రాప్, పొలం వద్దే పంట కొనుగోలు వంటి వ్యవస్థలన్నీ నాశనం చేశారు. రైతులు ఎరువుల కోసం బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించే దుస్థితికి తెచ్చారు" అని జగన్ విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు

# భారత్ ఒక హిందూ దేశం

**లక్నో (మనసులో మాట) :** భారత్ ఒక హిందూ సమాజమని, ఇది ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన 'దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ.. భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. "ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల నుంచి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశారు. భారతదేశ చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామమందిరంపై కాషాయ పతాకాన్ని ఎగురవేశాం," అని ఆయన అన్నారు. ఎన్ని అణచివేతలు ఎదురైనా దేశ సాంస్కృతిక గుర్తింపు చెక్కుచెదరలేదని తెలిపారు. పౌరులందరూ ధర్మం, కర్తవ్యం, సేవ, త్యాగం వంటి విలువలను అలవరచుకోవాలని భగవత్ పిలుపునిచ్చారు. 1857 సిపాయిల తిరుగుబాటు అమరవీరులు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితకాలంలో విజయాన్ని చూడకపోయినా, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు.



# ప్రభాస్ 'స్పిరిట్' మొదలైంది..

### - ముఖ్య అతిథిగా చిరంజీవి -

**హైదరాబాద్ (మనసులో మాట) నవంబర్ 23 :** ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రకటించిన చిత్రం 'స్పిరిట్. ఎప్పటి నుంచో ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ ప్రాజెక్టు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఆదివారం మొదలైంది. ప్రారంభోత్సవానికి ప్రముఖ నటుడు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సినిమాని ఎప్పుడో అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. సెట్స్‌కి వెళ్లడం ఆలస్యమవుతూ వచ్చింది. యాక్షన్ థ్రిల్లర్గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ పోలీసు అధికారిగా కనిపించనున్నారు. ప్రకాశ్ రాజ్, వివేక్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని భారతీయ భాషలతోపాటు జపనీస్, కొరియన్, మాండరిన్లో విడుదల చేయనున్నారు. విజువల్స్ లేకుండా కేవలం ఆడియోతో క్రియేట్ చేసిన 'స్పిరిట్' టీజర్ సినిమాపై మరిన్ని అంచనాలు పెంచింది. టి- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ బ్యానర్లలో ప్రణబ్రెడ్డి వంగా, భూషణ్కుమార్, క్రిషన్కుమార్ నిర్మిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడు.

# ఇంటర్ పరీక్షల్లో మార్పులు

- ఎంపీసీలో మ్యాథ్స్కు ఇక మీద ఒక పేపర్ మాత్రమే
- బైపీసీలో జువాలజీ, బోటనీ కలిపి బయాలజీ గా మార్పు
- ఫిజిక్స్, కెమిస్ట్రీలకు 60 నుండి 85 కు మార్కుల పెంపు

ఇంటర్ విద్యలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యాసంవ త్సరం ప్రధాన పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీకి 500 మార్కులు ఉండగా వీటిలో రాత పరీక్షకు 470, ప్రాక్టికల్స్ (కెమిస్ట్రీ 15, ఫిజిక్స్ 15) 30 మార్కులు ఉంటాయి. గతంలో మ్యాథ్స్ సబ్జెక్టు రెండు పేపర్లుగా నిర్వ హిస్తుండగా పేపర్-1ఏకు 75, పేపర్-1బీకి 75 మార్కులు కలిపి 150 మార్కులు ఉండేది. ఈ ఏడాది నుంచి దీనిని కుదించి మొత్తం 100 మార్కులు ఒకే పేపరు నిర్వహించనున్నారు. అలాగే ఫిజిక్స్ 85, కెమిస్ట్రీ 85, ఫస్ట్, సెకండ్ లాంగ్వేజెస్కు 100 మార్కులు చొప్పున రెండు పరీక్ష పత్రాలు అందించనున్నారు. మ్యాథ్స్కు 35 పాస్ మార్కులుగా నిర్ధారించారు. అలాగే బైపీసీకి 500 మార్కులు ఉండగా ఇందులో రాత పరీక్షలకు 455 మార్కులు, ప్రాక్టికల్స్ (కెమిస్ట్రీ 15, ఫిజిక్స్ 15, బోటనీ, జువాలజీ 15) 45 మార్కులు ఉంటాయి. గతంలో బోటనీ 60 మార్కు లకు, జువాలజీ 60 మార్కులుగా ఉండేవి. ఈ ఏడాది నుంచి ఈ రెండు ప్రశ్నపత్రాలను కలిపి ఒకే ప్రశ్నపత్రంగా 85 మార్కులుగా అందించను న్నారు. ఆన్సరేట్లు మాత్రం రెండుగా ఉండనున్నాయి. బోటనీ 43, జువాలజీ 42 మార్కులుగా ప్రశ్నలుంటాయి. దీనికి 29 మార్కులు వస్తే ఉత్తీర్ణతగా ప్రకటిస్తారు. ఫిజిక్స్ 85, కెమిస్ట్రీ 85 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. ఫస్ట్, సెకండ్ లాంగ్వేజ్లకు 100 మార్కుల చొప్పున పరీక్ష పత్రాలను అందించనున్నారు.

### కొత్త జిల్లాలు, పేర్ల మార్పు..

# ఎంత సాగితే అన్ని వివాదాలు !

మొదటి పేజి తరువాయి... కైకలూరును కృష్ణా జిల్లాలో కలపడం, గూడూరును నెల్లూరుకు మార్చడం, పెనమలూరు, గన్నవరంలను కృష్ణా నుంచి ఎన్‌టీఆర్‌కి మార్చడం వంటి సూచనలు ఉన్నాయి. ఇలాంటివి చాలా ఉన్నాయి. విజయవాడలో కలిసిపోయిన పెనుమలూరు జిల్లా కేంద్రం మచిలీపట్నంలో ఉండటం ఏమిటన్న ప్రశ్న వస్తోంది.

పేర్ల మార్పు పైనా ఎన్నో వివాదాలు ఉన్నాయి. ఏ పేర్లు పెడతారన్నదానిపై అనేక వదంతులు వచ్చాయి. ఏదీ ఫైనల్ కాలేదు. కానీ ఈ విషయాల్లో ఎంతగా నాన్చితే.. ఎంతగా ప్రచారం జరిగితే అన్ని డిమాండ్లు పుట్టుకు వస్తాయి. రె వెన్యూ శాఖ రిపోర్ట్‌ను ముఖ్యమంత్రికి సమర్పించనుంది. క్యాబినెట్ సమావేశంలో చర్చించి, డిసెంబర్‌లోపు జీఓలు జారీ చేస్తారు. ప్రజావేదికలు, డేటా ఆధారంగా ప్రజలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుంటామని మంత్రులు హామీ ఇస్తున్నారు. కానీ ఇక్కడ అసలైన సమస్య ఉంది. జనాభా లెక్కల తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉంది. దానికి తగ్గట్లుగా విభజన చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితే, పరిపాలన సులభమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది కానీ, రాజకీయ వివాదాలు, ప్రాంతీయ డిమాండ్లు పెరిగితే, మరిన్ని సవాళ్లు ఎదురవుతాయి.

### కొత్త కార్మిక కోడ్‌లు

# చారిత్రాత్మక సంస్కరణలు

**తాడేపల్లి నవంబర్ 23(మనసులో మాట ) :** దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు చారిత్రాత్మక సంస్కరణలని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సామాజిక భద్రత రంగంలో తొమ్మిది చట్టాలను ఏకీకరించి కొత్త కోడ్ తెచ్చామని, ముఖ్యంగా అసంఘటిత రంగం, గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లకు మొదటిసారిగా సోషల్ సెక్యూరిటీ ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నేషనల్ మరియు స్టేట్ సోషల్ సెక్యూరిటీ బోర్డులు ఏర్పాటు చేసి, సోషల్ సెక్యూరిటీ ఫండ్ సృష్టించామని వివరించారు. సీపీఎఫ్ , ఈఎస్ఐ ప్రయోజనాలను అన్ని రంగాలకు విస్తరించాం. తల్లి, తండ్రి, భార్య, పిల్లలు మాత్రమే కాకుండా అత్త-మామలు కూడా వైద్య సేవలను పొందగలరు. ఫ్యాక్టరీ నుండి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగినా ఈఎస్ఐ పూర్తి ప్రయోజనాలు వర్తిస్తాయి. మహిళ ఉద్యోగులకు 26 వారాల మాతృత్వ సెలవులు, అవసరమైతే వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యం ఉంచామని తెలిపారు.

**పారిశ్రామిక వివాదాల కోడ్ 2020**

51శాతం సభ్యత్వం ఉన్న ట్రేడ్ యూనియన్‌కి చట్టబద్ధ గుర్తింపు ఇస్తున్నామని చెప్పారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయీలకు కూడా శాశ్వత ఉద్యోగుల్లాగే అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఉద్యోగం కోల్పోయిన వారికి వర్కర్ రీ-స్కిల్లింగ్ ఫండ్ ద్వారా 15 రోజుల వేతనం అందిస్తామని తెలిపారు. 300 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో తొలగింపుకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అన్నారు.

**వేతనాల పై కోడ్ 2019**

కనీస వేతనం కన్నా తక్కువ చెల్లించే అవకాశాన్ని పూర్తిగా నిరోధించామని చెప్పారు. ఓవర్‌టైమ్‌కు రెట్టింపు వేతనం తప్పనిసరి. పురుష-మహిళలకు సమాన వేతనం, లింగ వివక్షకు నో అన్నారు. వేతనాలు సకాలంలో చెల్లించడం చట్టబద్ధ బాధ్యత అని తెలిపారు.

**ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ 2020**

ప్రతి ఉద్యోగికి వార్షిక హెల్త్ చెకప్, అపాయింట్‌మెంట్ లెటర్, పెద్ద సంస్థల్లో సేఫ్టీ కమిటీలు తప్పనిసరి చేశారు. వలస కార్మికులకు జర్నీ అలవెన్స్ అండ్ పోర్టబిలిటీ అందుబాటులో ఉంది. డిజిటల్ మీడియా, డబ్బింగ్ ఆర్టిస్టులు కూడా కార్మిక రక్షణ పరిధిలోకి వస్తారు. మహిళలకు రాత్రిపూట పనికి భద్రతా చర్యలతో అనుమతి, పని అనంతరం ఇంటి వరకు భద్రతగా చేర్చే బాధ్యత యాజమాన్యంపై.. ముఖ్యంగా కార్మికుడి ఇష్ట ప్రకారం 8 గంటలు లేదా 10 గంటల పని చేయవచ్చు అని తెలిపారు. 50 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో శిశు సంరక్షణ కేంద్రం తప్పనిసరి. అలాగే కార్మికుడు బలపడితే దేశం బలపడుతుంది. కార్మికుల జీవన ప్రమాణాల పెంపు కోసం, భద్రత కోసం, గౌరవం కోసం ఈ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు మంత్రి.





# రైవాడ జలాశయంలో పడవ బోల్తా

- ముగ్గురు యువకులు దుర్మరణం
- ఒకరి ఆచూకీ లభ్యం.. ఇద్దరి కోసం గాలింపు
- మృత్యుంజయుడుగా ప్రాణాలతో బయటపడ్డ 'ప్రసాద్'



మృత్యుంజయుడు జాలాడ ప్రసాద్

**దేవరాపల్లి, నవంబర్ 23(మనుసులో మాట):** అనంతగిరి మండలం జీనబాడు గ్రామంలో రైవాడ జలాశయంలో జరిగిన పడవ ప్రమాదంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ముగ్గురు యువకులు మృత్యువాతపడగా, ఒకరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. గంజాయి జీవన్ కుమార్ (19) మృతదేహం లభించగా, గాలి అప్పలరాజు (24), దేబార రమేష్ (18) కోసం గాలింపు కొనసాగుతోంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..జీనబాడు గ్రామానికి చెందిన గాలి అప్పలరాజు అటవీశాఖలో తాత్కాలిక ప్రొటెక్షన్ వాచర్‌గా పనిచేస్తున్నాడు. కొండ ప్రాంతంలో అక్రమ కలప రవాణా జరుగుతుందన్న సమాచారం రావడంతో, అతడు జాలాడ ప్రసాద్‌తో కలిసి జలాశయం గేట్ల వద్దకు పడవలో వెళ్లి కలపను స్వాధీనం చేసుకున్నాడు. అనంతరం కలపను దేవరాపల్లి అటవీశాఖ కార్యాలయానికి తీసుకెళ్లి అధికారులకు అప్పగించాడు.



జాగ్రత్తగా తిరిగి వెళ్లాలని అధికారులు సూచించినప్పటికీ, అప్పలరాజు 'ఆటోలో వెళ్లిపోతాను సార్' అని వారికి తెలిపినట్టు అటవీశాఖ వర్గాలు వెల్లడించాయి.
అయితే అప్పలరాజు ఎందుకు మరలా రైవాడ జలాశయానికి ఎందుకు వెళ్లాడనేది ఇంకా స్పష్టత రాలేదు. తిరిగి ఆటోలో వెళ్తానన్న అప్పలరాజు, ప్రసాద్ తో కలిసి రైవాడ జలాశయం గేట్ల వద్దకు వెళ్లాడు. అక్కడ జీనబాడు గ్రామానికి గంజాయి జీవన్ కుమార్ (19), దేబార రమేష్ (18) కనిపించడంతో, వారితో కలిసి మొత్తం నలుగురు యువకులు పడవలో జీనబాడు రేవువైపు బయలుదేరారు. జీనబాడు గ్రామంలో ఉన్న జలాశయం ఒడ్డుకు సుమారు 150 మీటర్ల దూరంలో ఉన్నప్పుడు ఆ పడవలోకి ఒక్కసారిగా నీరు చేరడంతో అది బోల్తాపడింది. ఈత రాని ముగ్గురు యువకులు నీటిలో కొట్టుకుపోయారు. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు గల్లంత
తేలియాడిన పడవను పట్టుకుని ప్రసాద్ కేకలు వేయగా, సమీపంలో పశువులు మేపుతున్న అతని తండ్రి జాలాడ సత్యం, బంధువులు వేరే పడవ మీద వెళ్లి అతన్ని రక్షించారు. అదే సమయంలో జీవన్ కుమార్ మృతదేహాన్ని ఒడ్డుకి తీసుకువచ్చారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న దేవరాపల్లి ఎస్సై వి. సత్యనారాయణ ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతగిరి ఎస్సై డి. శ్రీనివాసరావుకు వివరాలు అందజేశారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక విభాగాలకు అత్యవసర గాలింపు సూచన పంపారు. చీకటి కారణంగా రాత్రివేళ గాలింపు నిలిచిపోయింది. గాలి అప్పలరాజు (24), దేబార రమేష్ (18), గంజాయి జీవన్ కుమార్ (19) ముగ్గురు జీనబాడు గ్రామానికి చెందినవారే. చేతికందిన కొడుకులను కోల్పోయామని తల్లిదండ్రులు బోరున విలపిస్తుండగా, జీవన్ కుమార్ కుటుంబ సభ్యులు ఇప్పుడే నీ జీవితమే మొదలైంది బాబూ ఇలా ఎలా మమ్మల్ని వదిలి వెళ్లిపోతావురా అంటూ కన్నీరుమున్నీరయ్యారు. అప్పలరాజు, రమేష్ మృతదేహాలు లభ్యం కాకపోవడంతో కుటుంబికులు, గ్రామస్తులు రాత్రంతా జలాశయం ఒడ్డున వేచి చూశారు.

## విశాఖ తర్వాత అభివృద్ధి చెందుతుంది

# నర్సీపట్నమే

**- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు -**



**నర్సీపట్నం ,నవంబర్ 23 (మనసులో మాట)..**విశాఖపట్నం తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నది నర్సీపట్నమేనని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. నర్సీపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసత్య షాపింగ్ మాల్ను ఆదివారం స్పీకర్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నర్సీపట్నం పట్టణం ఏజెన్సీ ముఖద్వారంగా ఉండటమే కాకుండా పర్యాటక పరంగా కూడా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటోందన్నారు. పక్కనే ఉన్న ప్రముఖ పర్యాటక కేంద్రం లంబసింగి అభివృద్ధి చెందడంతో, మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు పెద్ద ఎత్తున ఇక్కడికి తరలివస్తున్నారని తెలిపారు. మరో వైపు మాకవరపాలెం మండలంలో పారిశ్రామిక ప్రగతి కనిపిస్తోందని, ఇప్పటికే రెండు పరిశ్రమలు రాగా, మరో నాలుగైదు పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. నర్సీపట్నంలో పెరుగుతున్న జనాభా, పర్యాటకుల రద్దీ దృష్ట్యా ఇక్కడ మరెన్ని షాపింగ్ మాల్స్, హోటళ్లు, ఎంటర్టైన్మెంట్ పార్కుల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో నర్సీపట్నం ఒక గొప్ప ఎడ్యుకేషన్ హబ్గా మారి మన పిల్లలకు స్థానికంగానే ఉపాధి లభించాలని ఆకాంక్షించారు. నిర్వాహకులకు వ్యాపారం లాభసాటిగా సాగాలని, ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ దేవుని ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ యాజమానులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు

**అనకాపల్లి, నవంబర్ 23 (మనసులో మాట):** అనకాపల్లి కలెక్టరేట్ లో ఆదివారం భగవాన్ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భగవాన్ సత్యసాయి బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర తదితరులు పూజలు జరిపారు. అనంతరం సత్య సాయి సమితి ప్రతినిధులు తో కలిసి కేక్ కటింగ్ చేశారు. సత్య సాయి సేవా సమితి ఆధ్యర్యంలో జరుగుతున్న సేవ కార్యక్రమాలు గురించి కలెక్టర్ విజయ్ కృష్ణన్ ,మళ్ళ సురేంద్ర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ సత్యనారాయణ, సత్య సాయి సేవా సమితి ప్రతినిధులు అప్పలనాయుడు, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామదేవ వ్యాయామ సంఘ నూతన భవనం ప్రారంభం

**ముఖ్య అతిధిగా హాజరైన అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**



**అనకాపల్లి, నవంబర్ 23 (మనసులో మాట):** అనకాపల్లి వేల్పులవీధి లోని శ్రీరామ దేవ వ్యాయామ సంఘం నూతన ఏసీ భవనం అనకాపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ హాజరై జిమ్ కి సంబందించిన పరికరాలను పరీక్షించి వ్యాయామం చేసి వస్తువులను ప్రారంభించారు. శ్రీ రామ వ్యాయామ సంఘం భూమి పూజ కార్యక్రమం 2009 లో రామకృష్ణ చేతుల మీద జరుగగా మరలా ఇప్పుడు నూతన ఏసీ భవన్ ప్రారంభోత్సవం ఆయన చేతుల మీదగా జరుగు తున్నందుకు సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు మంగా ఈశ్వర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బొద్దపు ప్రసాద్, నేషనల్ బాడీ బిల్డర్ కృష్ణాజీ, గ్రంధాలయ పూర్వపు ఆదికారి బి. నాగేశ్వరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, శ్రీ రామదేవ వ్యాయామ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు పరాయి పాలు

- విలేకరుల స్థలాన్ని కబ్జా చేసిన బుడ్డిగా కొండమ్మ
- హుకుంపేటలో అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయలేని అధికారుల బలహీనత.
- గిరిజనేతర బుడ్డి కొండమ్మ అక్రమాలపై చర్యలు తీసుకోండి - గిరిజన సంఘాల డిమాండ్





**హుకుంపేట నవంబర్ 23 (మనసులో మాట)...** హుకుంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ కట్టడాలు రోజురోజుకీ పెరిగిపోతూ ప్రజల్లో ఆగ్రహం రేకెత్తిస్తున్నాయి. మండల కేంద్రంలోని ఐసిడీఎస్ కార్యాలయం వెనుక సర్వే నెంబర్ 75/పిలో గతంలో గిరిజన విలేకర్లకు ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఇల్ల స్థలాలు కేటాయించారు. అయితే గత మూడు రోజులుగా గిరిజనేతర బుడ్డి కొండమ్మ అక్కడ బలవంతంగా కంచె వేసి భూమిని ఆక్రమిస్తున్నారని ఆరోపిస్తున్నారు.
ఈ విషయంపై విలేకరుల యూనియన్, స్థానిక తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించినా ఎటువంటి చర్యలు లేవని బాధితులు పేర్కొన్నారు. ఈ భూమి అధికారులే ఇచ్చారు. మీకు ఏం చెప్పాలి?" అంటూ ఆమె గిరిజనులతో గొడవపడి బెదిరింపులకు దిగినట్లు సమాచారం.
గిరిజనుల స్వయం పాలన, భూ హక్కుల కోసం అల్లూరి సీతారామరాజు, మర్రి కామయ్య వంటి మహనేతలు పోరాడి సాధించిన హక్కులను ప్రజాప్రతినిధులే నీరుగారుస్తున్నారని గిరిజన సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. "గెలిచిన గిరిజన నాయకులే గిరిజనుల మోసం చేస్తున్నారా?" అంటూ మండలంలో చర్చ నడుస్తోంది.
ఇప్పటికే బుడ్డి కొండమ్మ అక్రమంగా 2 ఇళ్లు, 4 షాపులు, కొత్తగా రెండు పోర్షన్ స్లాబ్ ఇల్లు నిర్మించడంతో పాటు వెలుగు కార్యాలయ స్థలాన్నికూడా ఆక్రమించిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చర్యలు తీసుకోకుండా రెవెన్యూ అధికారులు ఆమెకు మద్దతుగా వ్యవహరిస్తున్నారన్న అనుమానాలు గిరిజన సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి.
అక్రమ కట్టడాలపై స్థానిక సర్పంచ్ నుంచి ఇప్పటిదాకా ఎటు వంటి నిరోధ చర్యలు లేవని విమర్శలు వినిపిస్తున్నాయి.
ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలను కూల్చివేసి, బుడ్డి కొండమ్మపై ఎల్‌టిఆర్ కేసు నమోదు చేయాలి" అని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## పోలవరం తీరంలో డ్రోన్ కెమెరా తో

# పోలీసుల నిఘా





**ఎస్. రాయవరం, నవంబర్ 23, (మనసులో మాట).** కార్తీక మాసం ముగిసినప్పటికీ మండలంలోని రేవుపోలవరం సముద్ర తీరానికి ఆదివారం కావటంతో సందర్శకుల తాకిడి పెరగింది. దీనితో స్థానిక పోలీసులు సముద్ర తీరంలో డ్రోన్ కెమెరా తో నిఘా ఏర్పాటు చేసారు. రేవుపోలవరం తీరానికి ఉదయం నుండి పెద్ద సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు. సముద్ర స్నానాలు ఆచరించి సరదాగా గడిపారు. తీరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పెంటకోట మెరైన్ పోలీసులుతోపాటు స్థానిక పోలీసులు గస్తీ నిర్వహించారు. సందర్శకులు సముద్రం లో ప్రమాద ప్రాంతాలుకు వెళ్ళకుండా హెచ్చరించారు. వివిధ ప్రాంతాలు నుండి సందర్శకులు తరలివచ్చి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు.

## శారదా నది తీరాన బ్రాహ్మణ పిత్ర కార్యాల

# భవన నిర్మాణం

**అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చే ప్రారంభోత్సవం**




**అనకాపల్లి, నవంబర్ 23 (మనసులో మాట):** అనకాపల్లి శారద నది తీరాన బ్రాహ్మణ సేవా సంఘం చే నిర్మించిన పిత్ర కార్యాల భవనానికి ఆదివారం మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రారంభోత్సవం చేశారు. ముందుగా బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు పూర్ణ కుంభంతో, మంగళ వాయిద్యాలతో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు స్వాగతం పలికారు. అనంతరం పిత్ర కార్యాల భవనం ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కార్యరూపం దాల్చడానికి దోహదపడిన గంటి రవి, శ్రీకాంత్ తదితర సోదరులందరికీ అభినందనలు తెలియజేశారు. ఒక వ్యక్తి తలుచుకుంటే ఎంతటి కార్యాన్నైనా సాదించవచ్చు అనే దానికి ఈ పిత్రకార్యాల భవన నిర్మాణమేనన్నారు. పిత్ర కార్యక్రమాలు చేయడానికి చక్కటి ఆలోచనతో ఎక్కడెక్కడో చేసుకోవాల్సిన అవసరం లేకుండా అన్ని ఒకచోటే చేసుకొనే విధంగా అందరి సహాయ సహకారాలతో చేపట్టడం అందరి గొప్పతనమేనని కొనియాడారు. ప్రతి విద్యార్థి వేదం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వేదం లోనే సంస్కారం, సంస్కృతి ఉందని, వేదం లో ప్రతిష్టమైన విద్యా వ్యవస్థ వంటివన్నీ ఉన్నాయి కాబట్టే అగ్రస్థానానికి రాగలుగుతున్నామని అన్నారు. గతంలో తనైతే భారతరత్న పీవీ నరసింహారావు తో కలిసి పనిచేయడం అనేది అదృష్టం గా భావిస్తున్నానని, అటువంటి వ్యక్తి ని మునుపెన్నడూ చూడలేదని, పలు భాషల్లో అపారమైన ప్రావీణ్యంతో ఉండేవారని గుర్తు చేశారు.
బ్రాహ్మణ సేవా సంఘానికి మంచి ప్రాధాన్యం ఉన్న ప్రాంతంలో బ్రాహ్మణ కళ్యాణ మండపానికి నిమిత్తం చింతామణి వారిచ్చిన 27 సెంట్లు కేటాయించామని, అది కూడా చాలామంది ఆక్రమణ చేయడానికి ప్రయత్నించారని, ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి ఒక కమిటీ వేసుకొని ఆ కమిటీ ద్వారా గవర్నమెంట్ నుంచి అప్రూవల్ తీసుకొని నిర్మాణం చేయాలని ఆలోచన తో ఒక ఆర్డర్ కూడా తీసుకోవడం జరిగిందన్నారు.
సీజఫ్ గ్రాండ్ కింద 20 లక్షలు సమకుర్చుకోగలితే ప్రభుత్వం నుంచి 80 లక్షల సీజఫ్ నిధులు మంజూరు చేసే కార్యక్రమంతో ఈ మండపాన్ని కోటి రూపాయలతో నిర్మాణం చేపట్టవచ్చా న్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రేపటి నుంచి రైతు వారోత్సవాలు

**కోటవురట్ల (మనసులో మాట) నవంబర్ 23:** కోటవురట్ల మండలంలో ఈనెల 24 నుంచి 29వ తేదీ వరకు రైతు వారోత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి బి.సరోజిని తెలిపారు. దీనిలో భాగంగా రైతుల ఇళ్లను సందర్శించడం జరుగుతుందన్నారు. అధికారులు బృందాలుగా ఏర్పడి వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు కుటుంబం నుంచి సేకరించిన వివరాలను విశ్లేషణ చేస్తామన్నారు అలాగే వారి సూచనలు ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుంటామన్నారు. డిసెంబర్ 3న రైతు సేవా కేంద్రాల్లో 2026-27 సంవత్సరానికి కార్యాచరణ ఖరారు చేయడానికి వర్క్ షాప్ నిర్వహిస్తామన్నారు.

# ఈనెల 25 సెమీ క్రిస్మస్ వేడుకలు

**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 23:** స్థానిక సౌత్ ఇండియన్ బాప్టిస్ట్ చర్చ్‌లో ఈనెల 25వ తేదీ సాయత్రం ఐదు గంటనుండి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని చర్చ్ సంఘ మిత్ర వ్యవస్థాపకులు, అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ జాన్ తెలిపారు. ఈకార్యక్రమంలో హనుమకొండ మాప్టిస్ట్ చర్చ్ నుండి రెవ.డాక్టర్ డి.జె. నిరంజన్ బాబు, హైదరాబాద్ ఏటిబిసి ప్రధాన కార్యదర్శి రెవ. డాక్టర్ బొంత శ్యామూల్ సజ్జన్, బెంగుళూర్ కెబిఎస్ఎస్ నుంచి రెవ.డాక్టర్ రామయ్య, చెన్నై ఏబిపిఎఫ్ అధ్యక్షులు రెవ.డాక్టర్ ఎస్.ప్రకాస్ రాజ్ పాల్గొంటారని తెలిపారు.

# సత్యసాయి జన్మదినం.. పేదలకు వస్త్రదానం



**విజయనగరం (మనసులో మాట) నవంబర్ 23:** స్థానిక బాబామెట్ట సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయత్రం ఏనుగుల తోటలోని సత్యసాయి భక్తుల నడుమ వందమందికి నిత్యవసర సరుకులు, వస్త్రదానం సమితి నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ రామకృష్ణ, కె.వి.వి.రమణనాయుడు తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఆర్మీ ఉద్యోగానికి ముగ్గురు యువకులు ఎంపిక




**చీడికాడ నవంబర్ 23, (మనసులో మాట)..** మండలంలో చెట్టుపల్లి పంచాయతీ కి చెందిన ముగ్గురు యువకులు ఆర్మీ సైనికులు గా ఎంపిక అవటం జరిగింది. తుంపాల చిన్నం నాయుడు పాతాళం మణి కుమార్ సిరిసిపల్లి గుణప్రసాద్ ఆర్మీ ఉద్యోగులుగా ఎంపికయ్యారు ఈ సందర్భంగా సర్పంచ్ గొర్లి గణేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు కు , గ్రామ పంచాయతీ కి మంచిపేరు తెచ్చిన ముగ్గురు యువకులు కు అభినందనలు తెలియజేస్తున్నాము అన్నారు. దేశానికి సేవ చేసే అవకాశం వచ్చిన మీరు మరింత మందికి ఆదర్శంగా నిలవాలనీ ఆయన కోరారు

## జాబ్ మేళా ను నిరుద్యోగులు

# సద్వినియోగం చేసుకోవాలి



**చీడికాడ, నవంబర్ 23, (మనసులో మాట)..** జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మాడుగులఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కోరారు మండల కేంద్రమైన చీడికాడ హైస్కూల్లో జాబ్ మేళా కార్యక్రమం ఆదివారం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ వ్యవసాయం చేస్తే గిట్టుబాటు ధర ఉండటం లేదన్నారు ఏదైనా ఉద్యోగం చేస్తే కుటుంబాన్ని పోషించుకోవచ్చునన్నారు అందుకే నియోజవర్గం 4 మండలాల్లో ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించమన్నారు కొండల్లో నిరుద్యోగ సమస్య ఉండకూడదు నిరుద్యోగ సమస్య ఉండకూడదు అని ఉద్దేశంతో ఈ జాబ్ మేళా వివిధ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించడం జరుగుతుందన్నారు అర్హులైన నిరుద్యోగుల అందరికీ వివిద కంపెనీలో ఉద్యోగాలు రావడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పి వి జి కుమార్ ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పోతల చిన్నంనాయుడు పంచాడ దాలినాయుడు సర్పంచ్ గాలి సోమలమ్మ బాలు ఉప సర్పంచ్ రొంగలి రామునాయుడు టిడిపి నాయకులు గవిరెడ్డి జగన్నాథం శ్రీనివాసరావు తేడా కృష్ణ పంచాయతీ పాల్గొన్నారు కార్యదర్శులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన

# సాయిబాబా 100వ జన్మదిన శుభాకాంక్షలు





**వి మాడుగుల నవంబర్ 23 (మనసులో మాట)..** మాడుగుల మాదమాంబ కాలనీలో వేచియున్న భగవాన్ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన ఈ ఉత్సవాలలో భాగంగా స్థానిక ఎంపీడీవో కే అప్పారావు బాబా మందిరాన్ని దర్శించి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయనను సమితి తరపున సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు, వివిధ శాఖల అధికారులు స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన భారీ ఎత్తులో జరుపబడినది, ఈ కార్యక్రమంలో మాడుగుల సర్పంచు ఎడ్ల కళావతి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీనాథ్ శ్రీనివాసరావు, ఎంపీపీ రాజారాం, ఉప సర్పంచ్ జవ్వాదివరహాలు, పుప్పాల అప్పలరాజు, జనసేన పార్టీ రొబ్బమహేష్, సత్య సాయి సేవ సమితి కన్వీనర్లు కే శ్రీనివాసరావు, పుట్ట బలరాం, రాచకొండ (ఆర్కే) మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహెూన్నతుడు భగవాన్ సత్యసాయి బాబా

## రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం (మనసులో మాట) నవంబర్ 23:** మానవుడిగా జన్మించినప్పటికీ తమ సేవా కార్యక్రమాల ద్వారా మహెూన్నతుడిగా ఎదిగిన వ్యక్తి భగవాన్ సత్యసాయిబాబా అని రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. భగవాన్ సత్యసాయిబాబా శత జయంతోత్సవాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అతిధులు అంతా సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ సాటి మానవులకు సేవ చేయడమే జీవిత పరమావధి అని చాటి చెప్పిన వ్యక్తి భగవాన్ సత్య సాయిబాబా అని పేర్కొన్నారు. ఆయన బోధనలు ప్రపంచ వ్యాప్తంగా ఎందరికో అనుసరణీయమని చెప్పారు. మానవత్వం, మానవ సేవకు ప్రతిరూపంగా జీవించిన సత్యసాయిబాబా చూపించిన మార్గాన్ని ప్రపంచవ్యాప్తంగా లక్షల కుటుంబాలు అనుసరిస్తూ, ఆయన బాటలోనే నడుస్తున్నాయని చెప్పారు. హిందూ మతానికి, హిందూయిజానికి ప్రపంచవ్యాప్తంగా గొప్ప పేరు తెచ్చిన వ్యక్తి అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు పదివేల సత్యసాయిబాబా ఆలయాలు ఉన్నాయని, ఇవే ఆయన గొప్పదనానికి నిదర్శనమని పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగారు రాజు మాట్లాడుతూ మానవత్వాన్ని చూపడం, తోటి వారికి సాయం చేయడమే సాయిబాబా బోధనల సారాంశమని పేర్కొన్నారు. తూర్పు కాపు ఛైర్పర్సన్ పాలవలస యశస్వి మాట్లాడుతూ, విద్య, ఆరోగ్య సంస్థల ద్వారా లక్షలాదిమందికి సేవనందించి, సత్యసాయి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. జాయింట్ కలెక్టర్ ఎస్. సేథు మాధవన్ మాట్లాడుతూ,లవ్ ఈజ్ గాడ్ అని ప్రచారం చేసిన వ్యక్తి సత్యసాయి అని అన్నారు. ప్రేమే మతమని, మానవత్వమే కులమని, హృదయమే భాష అని ప్రచారం చేసిన మహెూన్నతుడు సత్య సాయిబాబా అని కొనియాడారు. మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ఎన్.వెంకటేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో, ఆర్డిఓ డి.కీర్తి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలపించిన భజన గీతాలు ఆకట్టుకున్నాయి.

## ఘనంగా.. సంగీతకళానిధి, వాయులీన కళాకారుడు

# ద్వారం వారి జయంతి



**విజయనగరం (మనసులో మాట) నవంబర్ 23:** మహారాజప్రభుత్వ సంగీత,నృత్య కళాశాలలో మాసవారి కార్యక్రమాలలోభాగంగా శనివారం రాత్రి సంగీతకళానిధి, వాయులీన కళాకారుడు ద్వారంవెంకటస్వామి నాయుడు 138వ జయంతి ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - భాషా సాంస్కృతిక శాఖ. రాష్ట్ర స్రుజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన ఎ.దుర్గాభవాని (ఆకాశవాణి విశ్రాంత నిలయ విద్వాంసులు )వాయులీన శాస్త్రీయ సంగీతకచేరి జరిగింది. ముందుగా హంసధ్వని రాగం , వాతాపిగణపతిం కృతి ,స్వరకల్పన చేసారు. అనంతరం "ఎంతముద్దో ఎంతసొగసో " వంటి త్యాగరాజ కీర్తనలతో శ్రోతలను ఆకట్టుకున్నారు. ఆలిండియారేడియో నిలయవిద్వాంసులు ధన్వాడ ధర్మారావు మృదంగం, బి.దుర్గా శ్రీనివాస శర్మ ఘటం,వాద్యాలతో సహకరించి సభ రక్తికట్టించారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఆర్.ప్రభుత్వ సంగీత ,నృత్యకళాశాల పూర్వాధ్యక్షులు బి.అనూరాధ పరశురాం జ్యోతి ప్రకాశనం చేసారు. ఈకార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ వై.పరశురాం, డా.ఎ. గోపాలరావు, కళాశాల అధ్యక్షులు డా.మండపాక నాగలక్ష్మి, అధ్యాపకులు రాధాకృష్ణ, హిమబిందు, రాజ్యలక్ష్మి. ఎ.కే. మహాలక్ష్మి, కేవిఎల్ ఎన్ శాస్త్రి,దేవి సుజాత శ్రీనివాసరావు, సూపరింటెండ్ సునీల్ ,స్థానిక కళాకారుడు యం. వి. కామేశ్వరరావు తదితరులు పాల్గొని ద్వారం వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథి అనూరాధ పరశురాం మాట్లాడుతూ సంగీత కళాశాలకు అధ్యక్షునిగా 18ఏళ్ళ బాధ్యతలు వహించిన వెంకటస్వామినాయుడు ,వాయులీనకళాకారునిగా ప్రపంచానికి కళాశాల ఖ్యాతిని తెలియజేసారని అన్నారు. సభకుముందు కళాశాలవిద్యార్థులు అధ్యపకులు సురేష్,రాధాకృష్ణ పర్యవేక్షలో వాయులీనంతో అలరించారు.

# అనకాపల్లిలో ఘనంగా అక్కినేని నాగచైతన్య జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, నవంబర్ 23 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం లోని గాంధీనగరం, శ్రీ సత్యసాయి సేవా సమితి ప్రాంగణంలో ఆదివారం అక్కినేని నాగచైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్, ఉత్తరాంధ్ర నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షులు మళ్ళ సురేంద్ర పిలుపు మేరకు అనకాపల్లి అక్కినేని నాగచైతన్య, అఖిల్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఎస్. భానుచందర్ (అఖి) ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, చీరలు, దుప్పట్లు, పళ్ళు, రొట్టెలు, ఇతర సామాగ్రి పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 82 వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ పోలరపు త్రినాథ్, అనకాపల్లి బాలకృష్ణ,ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు మళ్ళ సంతోష్, అనకాపల్లి పట్టణ నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షులు చాగంటి సర్వారావు (అవ్వ) హాజరై అభిమానుల సమక్షంలో అక్కినేని నాగచైతన్య జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు చే ప్రతినిధుల్ని సత్కరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ జగన్నాథ్ స్వామి దేవస్థాన ఛైర్మన్ దాడి బుజ్జి, 82 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు దాడి జగన్, అనకాపల్లి అక్కినేని అభిమానులు షేక్ రియాజ్, మువ్వల రాజు, రమణ, శీను, కృష్ణ, సయ్యద్. షాజహాన్ ఉమా, కిరణ్, ప్రసాద్, మధు, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సత్యసాయిబాబా

# శత జయంతి వేడుకలు

**ఎస్. రాయవరం,నవంబర్23,(మనసులో మాట):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఆదివారం ఎస్. రాయవరం మండలపరిషత్ కార్యలయంలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధశాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ జె.రమేష్ బాబు సాయిబాబా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్య సాయిబాబాచేసిన సేవా కార్యక్రమం లను కొనయాడారు. విద్య, వైద్యం, మంచినీటిసదుపాయం వంటి సేవకార్యక్రమాలను చేపట్టినమహాన్నత వ్యక్తి సత్యసాయిబాబా అన్నారు. ఈసందర్భంగా స్థానిక ఎంపిడిఓ, గ్రామసచివాలయం ప్రభుత్వకార్యాలయాల సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయితీకార్యదర్శి రమేష్ బాబు, విఅర్ ఓలు నూకరాజు, జోగారావు తదితరులుపాల్గొన్నారు.

## రేపు విజయ్ పుట్టినరోజు సందర్భంగా

# నాతవరంలో రక్తదాన శిబిరం



**నాతవరం నవంబర్23( మనసులో మాట)..** నాతవరం, యువ నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 24వ తేదీన నాతవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నాతవరం మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకట రమణ తెలిపారు. ఈ రక్తదానం శిబిరం కేఎస్ఆర్ టీం, యువత ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ రక్తదానం శిబిరంలో మండలంలోని కూటమి నాయకులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు అమరావతి లో విద్యార్థులతో

# మారుమ్రోగనున్న మాక్ అసెంబ్లీ

## జిల్లా నుంచి బయలుదేరిన మెరిట్ విద్యార్థులకు అభినందన



**అనకాపల్లి, నవంబర్ 23 (మనసు లో మాట):** అనకాపల్లి లో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం చోడవరం లైన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహణకు బయలుదేరారు. ఈ సందర్భంగా అడ్వకేట్ కాండ్రేగుల డేవిడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల సమయంలో శాసనసభలో సభ్యులు ఏ విధంగా నడుచుకుంటారో, విధివిధానాలు పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు అమరావతి అసెంబ్లీ లో మాక్ అసెంబ్లీ నిర్విస్తున్నారని తెలిపారు. ప్రజల ద్వారా శాసనసభకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో ఏ విధంగా నడుచుకుంటారో వారి కర్తవ్య నిర్వహణ ఏ విధంగా నిర్వహిస్తారో చట్టసభలలో శాసనాలు ఏ విధంగా రూపొందిస్తారు. సమస్యలపై ఏ విధంగా సభ్యులు చర్చిస్తారనే దానిపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం కాకుండా వారి ద్వారానే సభను నిర్వహించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందుకు సంబంధించి 175 నియోజకవర్గాలలో గ్రామస్థాయి నుంచి పోటీలు నిర్వహించి నియోజకవర్గానికి ఒక్కరు చొప్పున ఎంపిక చేశారన్నారు. అలాగే అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ సిగ్మెంటులో ఉన్న విద్యార్థులను మెరిట్ ద్వారా ఎంపిక చేశారని తెలియజేశారు. సోమవారం జరిగే మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి చోడవరం లైన్స్ క్లబ్ సహాయ సహకారాలతో విద్యార్థులు వెళ్తున్నారని తెలిపారు. చోడవరం లైన్స్ క్లబ్ సభ్యులు అందరం విద్యార్థుల్ని అభినందిస్తూ సత్కరించామని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు రాజకీయాల పట్ల అవగాహన కలిగి మంచి ప్రజా ప్రతినిధులుగా సేవలందించాలని ఆకాంక్షించారు. విద్యార్థి పూజిత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న మాక్ అసెంబ్లీ కు ఎంపికవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూసర్ల సాంబశివరావు, నరసయ్యపేట సర్పంచ్ నాగబాబు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ గణపతి నాయుడు, వేపాడ సత్యనారాయణ, గనిరెడ్డి, విద్యార్థులు, కే పూజిత, రావాడ నారాయణమూర్తి, కే.ఎస్.ఎస్ మణికంఠ, స్నేహలత, జోత్స్న, గీతిక,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, చోడవరం లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బీమా చెక్కులు పంపిణీ



**పాయకరావుపేట నవంబర్ 23 మనసులో మాట..** తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు,జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి చేతుల మీదగా నక్కపల్లి మండలం సీతంపాలెం గ్రామానికి చెందిన అల్లు సింహాద్రి,రాజయ్యపేట గ్రామానికి చెందిన మూసనా అప్పలరాజు,న్యాయంపూడికి చెందిన సిహెచ్.ఆనందరావులకు జనసేన పార్టీ క్రియాశీలక ఇన్సూరెన్స్ చెక్కులను అందించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# స్కూటీ అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం



**హుకుంపేట నవంబర్ 23 (మనసులో మాట)..** మండల కేంద్రంలోని స్కూటీ అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన మండలం లోని తాడేపట్టు పంచాయతీ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. సత్యసాయి గుడి సమీపంలో స్కూటీ అదుపుతప్పి రహదారిపై పడిపోవడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో ప్రాంతంలో దుఃఖం చెలరేగింది. వివరాల్లోకి వెళితే కురబోయిన శ్రీను (45) అనే వ్యక్తి తన స్వగ్రామమైన నూర్పురై గ్రామానికి స్కూటీపై ప్రయాణం చేస్తున్నాడు. గడుగు పల్లి సత్యసాయి ఆలయం సమీపానికి రాగానే వాహనం ఒక్కసారిగా అదుపు తప్పి రహదారిపై బోల్తాపడ్డింది. ఈ ప్రమాదంలో శ్రీను తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు . మృతుడు బండి నడిపే వృత్తికి చెందిన వాడని తెలుస్తోంది. సత్యసాయి భక్తుడిగా కూడా ఆయన ప్రసిద్ధి పొందినట్టు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలనలు నిర్వహించారు. మృతదేహాన్ని పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం కోసం ఏర్పాటు చేశారు. అకస్మాత్తుగా జరిగిన ఈ ప్రమాదంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు. గ్రామంలో శోకసంద్రం అలుముకుంది.

# సమాజ సేవలో మహానుభావుడు సత్యసాయి



**కె.కోటపాడు, నవంబర్ 23 ( మనసులో మాట):** మానవ సేవయే మాధవ సేవ అని బోధించడంతోపాటు అచరణలో ఎంతో సమాజ సేవచేసిన మహానుబావుడు శ్రీ సత్య సాయి భగవానుడు అని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శ్రీ సత్యసాయి శతవర్ష జన్మ దినోత్సవాల రాష్ట్ర పండగను పురస్కరించుకొని మండలంలోని కింతాడ పంచాయతీ కూండ్రపువానిపాలెంలో శ్రీరామ సత్యసాయి మందిరంలో ఆదివారం పర్తివాసుని పుట్టుపండగ వేడుకగా ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా బండారు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారు కు సాయి భక్తులు, శ్రీ రావలమ్మ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ యజమాని కన్నూరు సూర్యనారాయణ తదితరులు స్వాగతం పలికారు. ముందుగా ప్రశాంతి పతకావిష్కరణ చేశారు. అనంతరం జ్యోతి ప్రకాశనం చేశారు. బాబా కు బర్త్ డే కేక్ ను సమర్పించారు.అలాగే పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అమృత కళాశాలు, వందమంది నారాయణలకు వస్త్రాలు, వికలాంగులకు ఉపకరణాలు, గర్భిణులకు పోషకాహారంను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీసత్యసాయి శత జయంతిని ఉత్సవాలను ప్రభుత్వపరంగా నిర్వహించడం హర్షణీయం అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో క్రమశిక్షణ, పరిశుభ్రత, ప్రశాంత వాతావరణాన్ని కొనియాడారు. శ్రీ సత్యసాయితో ఎమ్మెల్యే బండారుకు ఉన్న స్వీయ అనుభవాన్ని భక్తులకు వివరించారు.నారాయణ సేవ నూతన గదిని ఎమ్మెల్యే బండారు ప్రారంభం చేశారు. అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా భక్తుల పాలిట దేవుడు అని అన్నారు. శ్రీ సత్య సాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రేమావతారి యుగావతరి శ్రీ సత్య సాయిబాబా గురించి వివరించారు. శ్రీ సత్య సాయి సేవాసంస్థల జిల్లా సహ సమన్వయకర్త కన్నూరు అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్, మాడుగుల నియోజకవర్గం ప్రత్యేక అధికారిణి ఎం.ఆషాదేవి, తహసీల్దార్ ఎం.భుజంగరావు, డిప్యూటీ ఎంపీడీఓ రమణి, ఎంపీడీఓ కార్యాలయం ఏవో అప్పలరాజు, ఎస్.ఐ.ధనుంజయ్, శ్రీ సత్య సాయి సంస్థల స్కిల్ డెవలప్మెంట్ జిల్లా సమన్వయ కర్త అన్నం రాజశేఖర్, నాయకులు బత్తి రమణ, సబ్బవరపు రామనాయుడు, జూరెడ్డిరాము, దోకల నరసింహమూర్తి వెలగల పైడంనాయుడు, పూడి శ్రీనివాస్, కన్నూరు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# నేర శిక్షాస్మృతి సైబర్ నేరాల తీరు తెలుసుకోండి

## - ఎన్ సిసి విధ్యార్థులతో సీఐ



**చోడవరం ,నవంబర్ 23(మనసులో మాట ):** విధ్యార్థులు ప్రస్తుత చట్టాలు నేర శిక్షా స్మృతి గురించి సంపూర్ణ అవగాహన కల్పించుకోవాలని చోడవరం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు సూచించారు . ఆదివారం స్థానిక వివేకానంద జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ సిసి) విధ్యార్థులతో మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో పెచ్చు మీరి పోతున్న నేరాలు అదుపు చేయడానికి ఈ అవగాహన ఉపకరిస్తుందన్నారు. అదే విధంగా అందివచ్చిన ఆధునిక సాంకేతికను దుర్వినియోగం చేస్తూ కొందరు నేరగాళ్ళు పాల్పడుతున్న సైబర్ నేరాల గురించి, వాటికి గల అవకాశాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని చెప్పారు. సబిన్స్పెక్టర్ నాగ కార్తీక్ విధ్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

## గవర్లఅనకాపల్లిలో ఘనంగా జరిగిన

# శ్రీ గౌరీ పరమేశ్వరులు మహోత్సవం





**మునగపాక, నవంబర్ 23, మనసులో మాట..** మండలంలో గల గవర్ల అనకాపల్లి లో శనివారం జరిగిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నెహ్రుయూత్ క్లబ్ ద్వారా గౌరీ సేవా సంఘం తోటాడ క్లస్టర్ అధ్యక్షులు పొలమ రశెట్టి ఆనంద్ రావు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పొలమర శెట్టి భాగేశ్వరరావు గ్రామ పెద్దలు సర్పంచ్ దొడ్డి మంగ వేణు కోటేశ్వరరావు,ఎక్స్ ఎం.పీ.పీ కోయిలాడ వెంకట, ఎక్స్ .ఎం. పి .టి .సి దాడి లతా శ్రీనివాసరావు, ఎం.పీ.టీ.సీ కాండ్రేగుల వెంకటలక్ష్మి రాపిటి పరమేశ్వర రావు పొలమరశెట్టి నరేంద్ర కుమార్, పొలమరశెట్టి సుధాకర్, పొలమరశెట్టి జగ్గారావు , (పోస్ట్)పోలమర శెట్టి మురళి, ఆళ్ల సూరిబాబు, కర్రి అప్పారావు,దాడి రమణబాబు పొలమరశెట్టి అప్పారావు (రామలక్ష్మణ) ఆళ్ల వెంకటేశ్వర్లు,పెంటకోట శివాజీ, బుద్ధ మహాలక్ష్మి నాయుడు .దాడి గంగాజి (సన్నాఫ్ బుచ్చినాయుడు) పెంటకోట గంగాజి బోరు మెకానిక్ మల్ల వార్డ్ మెంబ ర్ మహాలక్ష్మి నాయుడు,వార్డ్ బుద్ధరవి పోల్నాటి మహాలక్ష్మి నాయుడు,పీలా రాముస్వామి .కర్రి శ్రీనివాసరావు దాడి జగ్గప్పారావు కాండ్రేగుల నాగేశ్వరరావు గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

# క్రీడల్లో రాణించే యువతకు ఉజ్వలమైన భవిష్యత్తు

## రాయల్ క్లబ్ బాక్సింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించిన దొడ్డి శ్రీనివాసరావు





**మునగపాక, నవంబర్ 23, మనసులో మాట..** ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో రాయల్ క్లబ్ బాక్సింగ్ ఇన్స్టిట్యూట్ ని యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు ప్రారంభించడం జరిగింది .దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాక్సింగ్ వ్యాయామం కబడ్డీ వాలీబాల్ వంటి గేమ్స్ టీనేజ్లో నేర్చుకోవడం ద్వారా యువత ఆరోగ్యంగా ఉండడం. అదే విధంగా గేమ్స్ లో నెంబర్ వన్ లా నిలిస్తే సేమ్ టైం విద్యకి ఎంత ప్రాధాన్యం ఉంటుంది. క్రీడాకారుడు యొక్క సర్టిఫికెట్స్ కూడా అంతే విలువ ఉంటుంది.తద్వారా విద్యా గేమ్స్ అనేవి యువతకు చాలా అవసరం అని అన్నారు .ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరాహ సత్యనారాయణ,నాగులపల్లి ఉపసర్పంచ్ గోసాల గోవింద్, రాయల్ క్లబ్ నిర్వాహకుడు రేగాని భాస్కర్ రావు, అనకాపల్లి పార్లమెంట్ తెలుగు అధికార ప్రతినిధి మల్ల రాజేష్. సీనియర్ బాక్సింగ్ కోచ్ మైలిపెల్లి సత్యనారాయణ, ఓరుగంటి భాస్కరరావు నేతల రాజు. మరియు క్రీడాకారులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.



## మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ సత్య సాయిబాబా

# శత జయంతి వేడుకలు

కొయ్యూరు నవంబర్ 23 (మనసులో మాట): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ సత్యసాయి బాబా సేవలను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ ప్రసాద్,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మరాజుపేట శ్రీ సత్య సాయి బాబా

# శతజయంతి ఉత్సవాలు



**మునగపాక, నవంబర్ 23, మనసులో మాట..** మండలంలో గల తిమ్మరాజుపేట గ్రామంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అవార్డు గ్రహీత పట్నాయక్ తిమ్మరాజుపేట సాయి మందిరానికి వచ్చి అక్కడ వృద్ధులకు రగ్గులు దుప్పట్లో పంపిణీ చేశారు. అలాగే గణపర్తి సత్య సాయిబాబా మందిరములో పతాస్కరణ జాతీయ అవార్డు గ్రహీత పట్నాయక్ ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలించారు. అనంతరం పేద ప్రజలకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణపతి బాబా మందిరం కన్వీనర్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణపులోవ రిజర్వాయర్లో యువకుడు గల్లంతు



రావికమతం నవంబరు 23 (మనసులో మాట): రిజర్వాయర్ లోకి స్నానానికి దిగిన యువకుడు గల్లంతయ్యారు. మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన గుమ్మడి వాసు 29 ట్రాక్టర్లో కూలీగా పనిచేస్తున్నారు. తన సహచర ముగ్గురు కూలీలతో ఆదివారం కళ్యాణపులోవ వెళ్లి రిజర్వాయర్లోకి స్నానానికి దిగారు. వాసు తప్ప మిగిలిన కూలీలు గట్టుకు చేరుకున్నారు. సమయం గడుస్తున్నప్పటికీ వాసు ఆచూకీ రిజర్వాయర్లో కనబడలేదు. దీంతో గల్లంతైన విషయాన్ని కొత్తకోట పోలీసులకు సహచర కూలీలు సమాచారం అందించారు. సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు రిజర్వాయర్లో గాలింపు చర్యలు. చేపట్టారు. చీకటి పడినప్పటికీ వాసు ఆచూకీ లభ్యం కాకపోవడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. ఈ విషయమై కొత్తకోట ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గల్లంతైన వాసు కు ఫిట్స్ వ్యాధి ఉందన్నారు అతను ధరించిన బట్టలు మొబైల్ ఫోను రిజర్వాయర్ గట్టుమీద ఉండడంతో మొదటగా బహిర్భూమికి వెళ్లారని సమీప ప్రాంతం లో వెతికే మన్నారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో రిజర్వాయర్లు కూడా గాలిస్తున్నామని తెలిపారు. ఆచూకీ కోసం వాసు తండ్రి రామారావు, తల్లి రుక్మిణి ఆందోళన చెందుతున్నారు.



## ఉమా వెంకటేష్ కు తెలుగు వెలుగు మహానంది

# జాతీయ పురస్కారం

### - ఉమా వెంకటేష్ సత్కరిస్తున్న నిర్వాహకులు -

**మునగపాక, నవంబర్ 23, మనసులో మాట..** మునగపాక మండలం ఉమ్మలాడ గ్రామానికి చెందిన ముల్లేట్ ఉమా వెంకటేష్ కోలాటం గురువుగా అనకాపల్లి జిల్లా దైవసేవారంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహితీ వేదిక విజయవాడలో జాతీయ నంది అవార్డులు ఉత్తమ కోలాటం గురువు మరియు సేవా విభాగంలో ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు రావడం పట్ల ఉమ్మలాడ గ్రామస్తులతో పాటు కళాకారులు ఉమా వెంకటేష్ ను అభినందించారు.

## గవరపాలెం లో ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా

# శతజయంతోత్సవ వేడుకలు

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ చే అన్నసమారాధన ప్రారంభం



**అనకాపల్లి, నవంబర్ 23 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం లోని గవరపాలెం సాయిబాబా మందిర ప్రాంగణంలో ఆదివారం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి అధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంత్సోవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ను దర్శించుకొని మాజీ శాసన మండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు శ్రీ సత్యసాయిబాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ కమిటీ చైర్మన్ కె.వి మహేశ్వరరావు, కో కన్వీనర్ యల్లపు మాధవరావు తదితరులు నాగ జగదీష్ కు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యాక్రమాన్ని నాగజగదీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, మల్ల సాయి, మల్ల స్వామి, పొలిమేర నాయుడు, కోరిబిల్లి మహాలక్ష్మి నాయుడు, అధికసంఖ్యలో బాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థినులు

# అందరూ డిశ్చార్జ్ అయ్యారు

### - హెచ్ఎం గోపాలం



**కొయ్యూరు నవంబర్ 23 (మనసులో మాట):** ఈనెల 15 తేదీ మొదలుకొని గత కొన్ని రోజులుగా అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అనారోగ్యానికి గురై రాజేంద్రపాలెం పిహెచ్సీ లో వైద్యం చేయించుకుని పూర్తిగా కోలుకొని తిరిగి పాఠశాలకు అందరూ చేరుకున్నారని,వారందరి ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉందని తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య సమస్యల దృష్ట్యా సత్వరమే స్పందించిన ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్ కి, పిహెచ్సీ వైద్య సిబ్బందికి, అలాగే పోలీస్ శాఖ వారికి మండల అధికారులకు వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులకు వివిధ సంఘాల నాయకులకు విద్యార్థినుల తల్లిదండ్రులకు పాఠశాల సిబ్బంది తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో

# చదవడం మాకిష్టం కార్యక్రమం



**నర్సీపట్నం, నవంబర్ 23 (మనసులో మాట)..** నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పీ.దమయంతి ఆధ్వర్యంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ బిఎస్. ప్రసాద్ పిల్లలకు మంచి నీతి కథలను వినిపించి వాటిపై ప్రశ్నలు వేశారు. పిల్లలు కూడా తమకు వచ్చిన కథలు వినిపించారు. గ్రంథాలయం పట్ల అవగాహన కల్పించడం వలన తల్లిదండ్రులు తమ పిల్లలను మొదటిసారిగా గ్రంథాలయానికి తీసుకొచ్చారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పీ.ప్రభాకర్ గడియారాన్ని చూపించి గంటలను, నిమిషాలను, సెకండ్లను ఏ విధంగా గుర్తించాలో విపులంగా వివరించారు. మరియు గడియారంలో రకరకాల కాలములను చూపించి, పిల్లల చేత జవాబులు రాబట్టారు. గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా బహుమతులు తీసుకోనివారికి ఈరోజు గ్రంధాలయాధికారిణి బహుమతులు అందించారు. చివర్లో కాళ్ళు, చేతుల అచ్చులు వున్న షీట్ మీద తప్పులు చేయకుండా దాటిన వారిని వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి వారం గ్రంధాలయానికి వచ్చి కొత్తకొత్త విషయాలు తెలుసుకోవాలని గ్రంధాలయాధికారిని చెప్పారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
సోమవారం 24 నవంబర్ 2025




# ఆకట్టుకున్న... సాంస్కృతిక కార్యక్రమాలు

## - శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల్లో..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 23:** రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తి గీతాలు, దశావతార నృత్య రూపకాలు కార్యక్రమానికి వచ్చిన ఆహూతులను అమితంగా ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పసుమర్తి శ్రీనివాస్ స్వీయ పర్యవేక్షణలో కళాశాల విద్యార్థులు డోలా స్రవంతి, బొర్రా తేజస్వి, అంజనా ఠాగూర్, చందనా బృందం దశావతార నృత్య ప్రదర్శనను అత్యున్నత నైపుణ్యంతో అందించి సభలోని ప్రతి ఒక్కరి ప్రశంసలు పొందారు. అలాగే శ్రీ సత్య సాయి గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ గురువా రెడ్డి మార్గదర్శకత్వంలో భక్తి, శ్రద్ధలతో శ్రీ సత్య సాయి భజనలు, కీర్తనలు ఆలపించారు. బాల గాయకుల స్వరాలు, వారి భక్తి ఛందస్సు సభలో ఆధ్యాత్మిక పరిమళాలు మరింతగా వెదజల్లాయి. సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తి కీర్తనలు, నృత్య కార్యక్రమాలు శత జయంతి వేడుకలకు ప్రత్యేకమైన కళాత్మక శోభను తీసుకొచ్చాయి. ఆధ్యాత్మికత, క్రమ శిక్షణ, సేవాస్ఫూర్తి సమన్వయంతో ఈ వేడుకలు అత్యంత విజయవంతంగా నిర్వహించబడ్డాయి. శత జయంతి సందర్భంగా వచ్చిన ఆహూతులు, అధికారులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.







## అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ

# విజయానంద్

### 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న సిఎస్



**అయినవిల్లి (మనసులో మాట) నవంబరు 23:** ప్రసిద్ధి చెందిన అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయక స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ (సీఎస్) విజయానంద్ దర్శించుకున్నారు. ఆదివారం ఆలయానికి విచ్చేసిన విజయానంద్ కు కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఎస్పీ రాహుల్ మీనా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి లు స్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి విచ్చేయగా సీఎస్ విజయానంద్ కు వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేదాశీర్వచనం అందజేశారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేదా ఆశీర్వచనం అందించగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ముదునూరు సత్యనారాయణ రాజు శేష వస్త్రంలతో వారిని సత్కరించారు. అనంతరం స్వామివారికి మొక్కుకున్న 108 కొబ్బరికాయలను చీఫ్ సెక్రటరీ విజయానంద్ కొట్టి మొక్కు తీర్చుకున్నారు. వేద పండితులు స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను ఆయనకు అందజేసారు .ఈ కార్యక్రమంలో అయినవిల్లి తహశీల్దారు విద్యాపతి, ఎస్సై హరికోట శాస్త్రి ఇతరులు పాల్గొన్నారు.



# సమాజసేవ చేయడమే నిజమైన ఆధ్యాత్మికత

### - ఎస్పీ బి.కృష్ణారావు

**పల్నాడు,నవంబర్ 23,(మనసులో మాట):** ప్రేమ - సేవ - సత్యం - ధర్మం - శాంతి విలువలను స్మరించుకుని సమాజసేవ చేయడమే నిజమైన ఆధ్యాత్మికత అని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అన్నారు.శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా పోలీసు ప్రధాన కార్యాలయం నందు చిత్రపటానికి ఎస్పీ పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు కలిసి సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఉపదేశించిన "ప్రేమ - సేవ - సత్య - ధర్మ - శాంతి" విలువలను స్మరించుకుని, సమాజ సేవే నిజమైన ఆధ్యాత్మికత అని పేర్కొన్నారు.భగవాన్ సత్య సాయి బాబా బోధించిన సేవా భావం, ప్రేమ, సమానత్వం వంటి సందేశాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధించిన మానవసేవే మాధవసేవ సందేశాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జేవి.సంతోష్,ఆర్ఐ ఎల్ గోపీనాథ్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం ఆగ్రహంతో ఉలిక్కిపడ్డ రాజమహేంద్రవరం జీజీహెచ్ వైద్యులు

- ▸▸ అసలు ఆ మందును రాజమహేంద్రవరం జీజీహెచ్ ద్వారా ఇవ్వలేదు
- ▸▸ "కాలం చెల్లిన మందుల" ఆరోపణపై జీజీహెచ్ వైద్యాధికారుల స్పష్టీకరణ
- ▸▸ ఆ రోగి పేరు, ఏ ప్రాంతమో కూడా తెలియటం లేదు..
- ▸▸ జిల్లా కలెక్టర్ కు ప్రాథమిక నివేదిక అందజేశాం
- ▸▸ సమగ్ర విచారణ నిమిత్తం కమిటీ ఏర్పాటు చేశాం..
- ▸▸ సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 23:** గడువు తీరిన మందుల పంపిణీ కారణంగా ఒక వ్యక్తి మృతిచెందాడన్న సమాచారంతో సీఎం చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరం జీజీహెచ్ వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. సామాజిక మాధ్యమాల్లో "రాజమండ్రిలో ప్రభుత్వ ఆసుపత్రిలో కాలం చెల్లిన బీపీ మందులు ఇస్తున్నారు" అనే ఆరోపణలు వ్యాప్తి చెందటంతో ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం రాజమహేంద్రవరం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆసుపత్రి అధికారులు అత్యవసరంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రకటించిన పోస్ట్‌కు రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వైరల్ అయిన పోస్టులో చూపించిన రెండు అమ్లోడిపిన్ మాత్రల బ్యాచ్ నెంబర్లను దృష్టిలో ఉంచుకుని, ఆసుపత్రి డ్రగ్ స్టోర్, ఫార్మసీ రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, జారీ రిజిస్టర్లను సమగ్రంగా పరిశీలించిన తర్వాత, ఆ బ్యాచ్ మందులు జీజీహెచ్‌లో ఎప్పుడూ అందలేదని నిర్ధారించామని తెలిపారు. పోస్టు చేసిన వ్యక్తిని ఆసుపత్రి యంత్రాంగం సామాజిక మాధ్యమం ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ, ఎటువంటి స్పందన రాలేదని అధికారులు వివరించారు. వైరల్ పోస్టులో పేర్కొన్న అనారోగ్యానికి గురైన వ్యక్తి వివరాలు కూడా తెలియజేయలేదని సూపరింటెండెంట్ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించబడిందని, మరింత నిశితంగా విచారణ దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందులో భాగంగా సంబంధిత అన్ని ఔషధాలపై నిశితంగా శోధన చేపట్టినట్లు తెలిపారు. జీజీహెచ్ డ్రగ్ స్టోర్‌లో ఉన్న అన్ని మందులు గడువు తేదీలు పరిశీలించిన తర్వాతే రోగులకు అందజేస్తున్నామని, వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయడం లేదని..వచ్చిన ఆరోపణలు నిరాధారమని స్పష్టం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కూడా దృష్టి పెట్టగా సీఎం చంద్రబాబు సీరియస్‌గా పరిగణించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు విలేకరులు అడుగగా, ఈ అంశంపై సంపూర్ణ నివేదికను జిల్లా కలెక్టర్ ద్వారా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పంపించా మన్నారు. కాగా విజయవాడ సెంట్రల్ డ్రగ్ స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బాలు శనివారం రాజమహేంద్రవరం వచ్చి ఈ అంశంపై ప్రత్యేకంగా విచారణ నిర్వహించినట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు. అయితే ఈ సందర్భంగా సదరు మందులు జీజీహెచ్ లో ప్రిస్క్రైబ్ చెయ్యడం జరగలేదని నిర్ధారణ చేసినట్లు తెలిపారు.

**అర్బన్ హెల్త్ సెంటర్లో ఇచ్చినట్లు ప్రాథమిక సమాచారం..**

పోస్టులో పేర్కొన్న టాబ్లెట్లు రాజమహేంద్రవరంలోని ఒక అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఇవ్వబడినవని ప్రాథమిక సమాచారం ఉన్నప్పటికీ, పోస్టు చేసిన వ్యక్తి పూర్తి వివరాలు ఇవ్వకపోవడంతో స్థలం ఖచ్చితంగా నిర్ధారించడానికి అవకాశం లేకపోయిందని తెలిపారు.ఈ సమావేశంలో చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ పీ శ్రీనివాస్, స్టోర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్కే నసీరుద్దీన్, ఆర్ఎంవో డాక్టర్ ఏవీ సుబ్బారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

**విచారణ కమిటీ ఏర్పాటు..**

రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనా జనరల్ ఆసుపత్రిలో రోగులకు గడువు ముగిసిన మందులు ఇవ్వబడినట్లు వచ్చిన ఆరోపణలపై తక్షణం సమగ్ర విచారణ చేపట్టేందుకు జిల్లా పరిపాలన నలుగురు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇన్‌చార్జ్ డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ కృష్ణం రాజు, ఇన్‌చార్జ్ సీఎఎస్ ఆర్ఎంఓ డాక్టర్ ఆర్వీ సుబ్బారావు, ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ (మెయిన్ స్టోర్స్) డాక్టర్ షేక్ నసీరుద్దీన్, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ (మెయిన్ స్టోర్స్) పీ శ్రీనివాస్ సభ్యులుగా ఈ నెల 24న విచారణ నిర్వహించి, పూర్తి వివరాలతో 24 గంటల్లోపు నివేదికను కలెక్టర్‌కు సమర్పించాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు.

# సత్యసాయి స్ఫూర్తితో సమాజ సేవలో ముందుండాలి

### - సత్యసాయి శత జయంతి వేడుకలలో కలెక్టర్ కీర్తి చేకూరి -



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 23:** భగవాన్ సత్యసాయి సమాజానికి ఆదర్శంగా నిలిచారని, ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ సత్యసాయి సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సేవ భావన సమాజ అభివృద్ధికి పునాది అన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభ్యున్నతిలో తమ వంతు పాత్ర నిర్వర్తించాలని సూచించారు. రాజమహేంద్రవరం ఆల్కాట్ గార్డెన్స్‌లోని శ్రీ సత్యసాయిబాబా మందిరం లో ఆదివారం ఉదయం జరిగిన సంప్రదాయ పూజా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ శత జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక భజన కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొని ముందుగా శ్రీ సత్యసాయి బాబా చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం భక్తులతో కలిసి భజనల్లో పాల్గొని, సాయి సేవా సంస్థలు వివిధ సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలను అభినందించారు.

కార్యక్రమం ఆల్కాట్ గార్డెన్స్, రాజమహేంద్రవరంలోని శ్రీ సత్యసాయి మందిరం ప్రాంగణంలో నిర్వహించబడింది. శత జయంతి వేడుకల సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక కేక్ కట్ చేశారు. శ్రీ సత్యసాయి సేవా సమాజము ఆధ్వర్యంలో, శ్రీ సత్యసాయి మందిరం, శ్రీ సత్య సాయి గురుకులం ఇంగ్లీష్ మీడియం పాఠశాల పరిసరాలలో ప్రతి నెలా నిర్వహించే భజన-ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థలు చేపడుతున్న ప్రతి నెల రెండవ, నాల్గవ ఆదివారాలు సాయంత్రం 4.50 గంటల నుంచి 5.45 గంటల వరకు జరిగే ఆధ్యాత్మిక-సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు, సెక్రటరీ, సేవాదళ ప్రతినిధులు , భక్తులు, గురుకులం టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సప్పా ఎక్స్ లెన్స్

# పురస్కారోత్సవం..


- పలు రంగాల ప్రముఖులకు ఘన సత్కారం
- విశేషంగా ఆకట్టుకున్న ఆలయ నృత్య ప్రదర్శన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 23:** వేలాది సన్మానాలు, వందలాది పురస్కారాలతో అంతర్జాతీయ ఖ్యాతి పొందిన విఖ్యాత నాట్య పండితుడు డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ ప్రతీ ఏడాది అందించే సప్పా ఎక్స్ లెన్స్ -2025 జాతీయ పురస్కార ప్రదానోత్సవం ఆదివారం స్థానిక తాడితోట సంహిత కన్వెన్షన్ సెంటర్ లో వైభవంగా నిర్వహించారు. సేవా రంగం నుంచి వంశీ రామరాజు, నందూరి సుబ్బారావు, నిమ్మలపూడి గోవింద్, వైద్య రంగం నుంచి డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ ఎం రామకోటేశ్వరరావు, ఆధ్యాత్మిక రంగం నుంచి రాపాక శ్రీనివాస్, పత్రికా రంగం నుంచి పొత్తూరి సుబ్బారావు, కుదుపూడి పార్థసారథి, రచనా రంగం నుంచి శిఖామణి, కళా రంగం నుంచి మల్లికార్జున్, నాట్యరంగం నుంచి డాక్టర్ వేణుగోపాల్, హేమ సుందర్ లకు జ్ఞాపిక, నూతన వస్త్రాలు, బిరుదు ప్రదాన పత్రం, శాలువా, పూల మాలతో సప్పా దుర్గాప్రసాద్, ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు, వైసీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం వీసీ డాక్టర్ డీ మునిరత్నం, ప్రముఖ వస్త్ర వ్యాపారి తుమ్మిడి రామ్ కుమార్, వాస్తు నిపుణుడు డాక్టర్ కేవీ రెడ్డి, గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, అదనపు ఎస్పీ ఎల్ చెంచురెడ్డి, ఆదిత్య గౌరవ సలహాదారు ఎస్పీ గంగిరెడ్డి, పంతం సత్యనారాయణ ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు, ఎస్పీఎఫ్ ఎస్పీ నరసింహారావు, ప్రముఖ పాత్రికేయుడు వీఎస్ఎస్ కృష్ణకుమార్ తదితరులు హాజరయ్యారు. వారి చేతుల మీదుగా అవార్డు గ్రహీతలను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ నాట్య రంగానికి సప్పా దుర్గాప్రసాద్ చేసిన, చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రతీ ఏటా వివిధ రంగాల నిపుణులను ఈ విధంగా సప్పా ఎక్స్ లెన్స్ అవార్డులను సత్కరించడం అభినందనీయమన్నారు. ఆయనకు పద్మశ్రీ అవార్డు అందజేసే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఆకాంక్షించారు. అంతరించిపోతున్న ఆలయ నృత్యాన్ని పునరుజ్జీవింపచేసి ఎందరో విద్యార్థులను నాట్య కళలో నిష్ణాతులుగా తయారు చేస్తున్నారని ప్రశంసించారు. దీనికి ముందు పంపన సత్యకుమారి శిష్యులచే జరిగిన భరత నాట్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పీవీఎస్ కృష్ణారావు, పీవీబీ సంజీవరావు, రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడా నుంచి డాక్టర్ వేణుగోపాల్ శిష్య బృందంచే ఆంధ్రనాట్యం, ఏలూరు నుంచి వచ్చిన హేమ సుందర్ శిష్యులచే కుచిపూడి నాట్యం, నర్తనం జరిపారు. సప్పా యశోదాకృష్ణ శిష్యులచే కూచిపూడి నాట్యం రసరమ్యంగా సాగింది. ఆలయ నృత్యం అద్భుతంగా ప్రదర్శించగా నవ జనార్ధనం నవరస విన్యాసంగా నిలిచింది. ఉదయం నుంచి రాత్రి వరకు నర్తించిన నర్తకీమణులందరికీ జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## ఆర్యాపురం సత్యనారాయణ స్వామి

# అమ్మ వార్లకు వెండి బంగారు ఆభరణాలు సమర్పణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 23:** రాజమహేంద్రవరం ఆర్యాపురంలో వేంచేసియున్న శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం భక్తుల విరాళంతో తయారుచేసిన పన్నెండున్నర కాసుల బంగారం సూత్రములతో కూడిన బంగారు తాడు, 325 గ్రాముల వెండి యజ్ఞోపవేతం, రాజమండ్రి నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమక్షంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మల్లా వెంకట రాజు, ఆలయ అర్చకులు సిబ్బందికి అందజేశారు. ఆదివారం సత్యనారాయణ స్వామి వారికి నిర్వహించిన పంచామృత అభిషేకములు శాంతి కల్యాణానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదిరెడ్డి శ్రీనివాస్, తన సమక్షంలో స్వామివారికి అమ్మవారికి బంగారం వెండి ఆభరణాలు అందజేయడం చాలా సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గన్ని కృష్ణ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆలయ చైర్మన్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ భక్తులు ఇంత పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు వెండి ఆభరణాలు తయారు చేసి ఇవ్వటం వారి దాతృత్వానికి, తెలియజేస్తున్నారని, వారికి శ్రీ స్వామివారి ఆశీర్వచనాలు తప్పకుండా ఉంటాయని, వారు మరింత అభివృద్ధి మరిన్ని దేవాలయాలకు కూడా వారి సేవలు అందించాలని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, ఆలయ చైర్మన్ మల్లా వెంకట్ రాజు, ధర్మకర్తల మండలి సభ్యులు కోలా రామచంద్రరావు, పెండ్యాల ఉమామహేశ్వరరావు, శీలం సత్యనారాయణ, నక్కల హరిప్రసాద్, వంజరపు శంకర్, కల్లూరి సూర్య నాగ వెంకట అన్నపూర్ణ, కొప్పుల రామేశ్వరి, అరవ సువర్చల సూర్య కుమారి, ఆలయ అర్చకుడు ఎక్స్ అఫీషియల్ సభ్యుడు పాణింగపల్లి సత్య శ్రీనివాస ఆచార్యులు, 34వ డివిజన్ ఇంచార్జ్ కేలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీవారి కల్యాణం నిర్వహించిన ఆచార్యులు పాణింగపల్లి పవన్ కుమార్ ఆచార్యులు, పాణింగపల్లి నిరంజన్ ఆచార్యులు, వేద పండితులు కల్యాణాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని వీక్షించి అన్నప్రసాదాలు స్వీకరించారు.



## 29న పాలకొల్లులో ఇన్స్యూరెన్స్ ఉద్యోగుల మహాసభలు

### - ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు సాయిబాబా

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 23:** కార్మిక సంఘాలు, ప్రతిపక్షాల అభ్యంతరాలు, నిరసనలను బేఖాతరు చేస్తూ లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకుని రావడం దారుణమని ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు పులుగుర్త సాయిబాబా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 29న పాలకొల్లులో ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ 28వ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక చట్టాలు కార్మికుల స్థితి గతులు మార్చలేవని, వీటి కారణంగా కార్మికుల పని గంటలు పెరుగుతాయని, కార్మికుల సంక్షేమానికి బదులు ఇవి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తున్నాయని కార్మిక సంఘాలు చెప్పడం నిజమని సాయిబాబా అన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు హానికరమైనవని సీపీఐ (ఎం) గతంలోనే చెప్పిందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన కార్మిక కోడ్లు 'వేతనాలు' అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చాయని బోనస్, ఇంటి అద్దె అలవెన్స్, రవాణా భత్యం, కమిషన్ మొదలైన ప్రయోజనాలను వేతనాల నిర్వచనం నుంచి మినహాయించారన్నారు. ఈ మినహాయింపులను మొత్తం వేతనంలో యాభై శాతానికి పరిమితం చేశారని, (గ్రాట్యుటీ, రిట్రెంచ్ మెంట్ పరిహారాన్ని ఇందులో చేర్చలేదన్నారు. ఫలితంగా ఉద్యోగుల ప్రయోజనాలు, యజమానుల ఖర్చులపై ప్రభావం పడుతుందని, వేతనాలకు ఇచ్చిన కొత్త నిర్వచనం గ్రాట్యుటీ ఖర్చుపై ప్రభావం చూపుతుందన్నారు. సంపద పంపిణీ చేయకుండా ఆర్థిక వృద్ధిపై దృష్టి సారిస్తే నిరుద్యోగం పెరుగుతుందని గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. దీనివల్ల కార్మికులు, కార్మిక సమాజాలు పేదరికంలో కూరుకు పోతాయని వారిలో అభద్రతాభావం నెలకొని ఆర్థికంగా దెబ్బతింటారని ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ లతో పాటు విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ, ఎల్ఐసీ ప్రయివేటీకరణ తదితర అంశాలపై పాలకొల్లులో జరిగే మహాసభల్లో కార్యాచరణ వుంటుందని సాయిబాబా తెలిపారు.

## కోడి గుడ్డు ధరలకు రెక్కలు పెరిగిన డిమాండ్ తగ్గిన సరఫరా



**కాజులూరు (మనసులో మాట) నవంబరు 23..** ప్రస్తుతం మార్కెట్లో కోడి గుడ్ల ధరలు ఒక్కసారిగా పెరిగి వినియోగదారులకు భారంగా మారుతున్నాయి. కార్తీక మాసం ముగియడంతో గుడ్ల వినియోగం పెరగడం, చలిగాలుల ప్రభావంతో కోళ్ల ఉత్పత్తి తగ్గిపోవడం, డిమాండ్ అధికమవడంతో సరఫరా తగ్గిపోవడయిఈ మూడు కారణాలు కలిసి గుడ్డు మార్కెట్‌ను ధరలు పెరగడానికి ఊతమిచ్చింది.చలి తీవ్రత పెరిగినప్పుడు కోళ్లలో ఉత్పత్తి స్వల్పంగా పడిపోతుంది. ఇదే సమయంలో కార్తీక మాసం పూర్తవడంతో గుడ్ల వినియోగం ఒక్కసారిగా పెరుగుతుంది. ఈ పెరిగిన డిమాండ్ మరియు తగ్గిన సరఫరా కలిసి ధరలను పెంచాయి. ప్రస్తుతం హోల్సేల్ మార్కెట్లో ఒక్క కోడి గుడ్డు ధర ?7 వరకు చేరుకుంది. అదే గుడ్డు రిటైల్ దుకాణాల్లో ?8 వరకు అమ్ముడు అవుతోంది. దిల్లీ, హైదరాబాద్, విజయవాడ, ఇతర పట్టణాల్లో కూడా ఇలాంటి పరిస్థితి కనిపిస్తోంది. వరుసగా రెండు మూడు వారాల నుండి గుడ్ల ధరల్లో పెరుగుదల నమోదవుతోంది.వ్యాపారుల ప్రకారం, చలికాలం కొనసాగుతున్నంతవరకు సరఫరా మెరుగుపడే అవకాశాలు తక్కువ. పౌల్ట్రీ ఫామ్‌లలో ఫీడ్ ఖర్చులు పెరగడం, రవాణా వ్యయం అధికమవడం కూడా ధరలను ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు, గుడ్డు ప్రోటీన్ ప్రధాన ఆహారం కావడంతో ప్రజలు దాని వినియోగాన్ని తగ్గించలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో వినియోగదారులు పెరిగిన ధరలతోకొంత ఇబ్బంది పడుతున్నప్పటికీ, పౌల్ట్రీ రైతులు మాత్రం కొంత ఊరట పొందుతున్నారు. గత కొన్నాళ్లుగా తగ్గుముఖం పట్టిన గుడ్డు ధరలు ఇప్పుడు కొంత లాభాన్ని అందజేస్తున్నాయి. మొత్తం గా చూస్తే, కార్తీక మాసం అనంతరం పెరిగిన డిమాండ్, చలిగాలుల కారణంగా సరఫరా తగ్గటం ఈ తాత్కాలిక ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు.

# వాళ్ళేం పాపం చేశారు! వాళ్ళ తప్పేంటి?

### - కన్న బిడ్డల్ని కడతేరుస్తున్న తల్లిదండ్రులు

### - జిల్లా లో అనేక కారణాలతో ఆత్మహత్య లు చేసుకుంటున్నారు





**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 23:** మా ఆయుష్షు కూడా పోసుకొని నిండు నూరేళ్లూ వర్ధిల్లు అని దీవించాల్సిన చేతులతోనే తల్లిదండ్రులు తమ పిల్లల ప్రాణాలు తీస్తున్నారు. దాంపత్య జీవితంలో గొడవలు, కుటుంబ కలహాలు, అనారోగ్య కారణాలు, ఆర్థిక సమస్యలు.. ఇలా కారణాలు ఏవైనా కావొచ్చు. పెద్ద వాళ్ల సమస్యలకు చిన్నారులు సమిధలవుతున్నారు.. నిజానికి పిల్లలకు ఒంట్లో కాస్తంత నలతగా ఉంటేనే కన్నవారు తీవ్రంగా కలవరపడిపోతారు! ఆడుకుంటూ పొరపాటున కింద పడ్డ బిడ్డకు చిన్నగాయమైతేనే విలవిల్లాడిపోతారు. అలాంటిది. కన్నబిడ్డల గొంతు నులిమి, వారికి విషం పెట్టి చంపేసేంత కర్కశత్వంగా మారుతున్నారు కొంత మంది తల్లిదండ్రులు. తాజాగా డా. బీ. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లో ఇలాంటి విషాదమే జరిగింది. నవంబర్ 18 న తన ఇద్దరు పిల్లలను హత్య చేసి.. ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు ఓ తండ్రి. తన ఇద్దరు పిల్లలను గోదావరి లో నెట్టి తర్వాత తాను కూడా బ్రిడ్జ్ పై నుంచి దూకి చనిపోయాడు. కోనసీమ జిల్లా లో అక్టోబర్ 14 న ఆలమూరు మండలం చిలకలపూడి గ్రామం లో ఇద్దరు పిల్లల్ని చంపి, తాను కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు కాకినాడ జిల్లా మే 13 న పిఠాపురం నియోజకవర్గం జగ్గయ్యపేట లో 5 నెలల పసికందును నూతిలో పడేసిన తల్లి. కాకినాడ జిల్లా మార్చి 15 న ఇద్దరు పిల్లల్ని కాళ్ళు, చేతులు కట్టి నీటిలో ముంచి చంపి, తాను కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

మరో వైపు కోనసీమ జిల్లాలోనే కాకుండా ఉభయ గోదావరి జిల్లాలో కూడా ఇటువంటివి ఎక్కువ జరుగుతూనే ఉంటున్నాయి. ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన అనిల్ కుమార్, సాయి లక్ష్మికి నాలుగేళ్ల క్రితం పెళ్లైంది. అనిల్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కావడంతో.. హైదరాబాద్‌లోనే ఉంటున్నాడు. పెళ్లి తర్వాత సాయిలక్ష్మితో కలిసి బాలానగర్‌లోని పద్మానగర్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు దిగారు. రెండేళ్ల క్రితం వీళ్లకు కవల పిల్లలు పుట్టారు. ఓ బాబు, ఓ పాప. అప్పటి వరకు బాగానే ఉన్న వాళ్ల కాపురంలో కలహాలు మొదలయ్యాయి. బాబుకు రెండేళ్ల వయసు వచ్చినా.. మాటలు రాకపోవడంతో స్పీచ్ థెరపీలో జాయిన్ చేశారు. పాప కూడా తరుచూ అనారోగ్యానికి గురవుతోంది. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలు అయ్యాయి. రోగిష్టి పిల్లలను కన్నావ్ అంటూ.. సాయిలక్ష్మిని నిత్యం దూషించేవాడు అనిల్. కన్న తండ్రి అయి ఉండి కూడా పిల్లలను కసురుకునేవాడు. ఉదయం ఉద్యోగానికి వెళ్లిన అనిల్.. సాయంత్రం ఇంటికి రాలేదు. తన అన్న ఇంటికి వెళ్లాడు. అన్న వదినతో కలిసి.. వైజాగ్‌లో ఓ ఫంక్షన్‌కు అటెండ్ అయ్యేందుకు ప్లాన్ చేశాడు. మరోవైపు పిల్లల పరిస్థితి.. రోజూ భర్త వేధింపుల కారణంగా.. ఇంట్లో ఒంటరిగా ఉన్న సాయిలక్ష్మి తీవ్రంగా మానసిక వేదనకు గురైంది. ఏ కన్న తల్లి చేయని విధంగా ఘాతుకానికి పాల్పడింది. ఇద్దరు పిల్లల ముఖాలపై దిండుపెట్టి ఊపిరాడకుండా చేసింది. గొంతు నులిమి కిరాతకంగా హత్య చేసింది. ఆ తర్వాత బిల్డింగ్ మీదకు ఎక్కి నాలుగో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది.

ఇటీవలికాలంలో జరిగిన వరుస ఘటనలు తీవ్ర విషాదాన్ని నింపుతున్నాయి. సమాజాన్ని కలవరపెడుతున్నాయి. ఆర్థిక సమస్యలు, ట్రేడింగ్, బెట్టింగ్ లాంటి వ్యసనాలు, కుటుంబ కలహాలు వంటివి వారి ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా పైకి కనిపించినా.. బలవంతంగా ఉసురు తీసుకునే స్వభావం వెనుక మానసిక రుగ్మతలే కారణం అంటున్నారు వైద్యులు.

**దారుణాలకి కారణాలు ఇవే:**

- దంపతుల మధ్య మనస్పర్థలు
- అక్రమ సంబంధాలు
- ఆర్థిక ఇబ్బందులు
- కుటుంబ సభ్యులు, ఇతర వేధింపులు
- నసిక సమస్యలు
- క్షణికావేశంలో విచక్షణ కోల్పోవడం
- విపరీతమైన కోపం
- శారీరక అనారోగ్యం
- చిన్న చిన్న తప్పులను పెద్దగా చేసి చూడడం

**గత మూడేళ్ల లో కోనసీమ జిల్లాలో నమోదైన ఆత్మహత్య కేసులు :** 2023 వ సంవత్సరం లో కుటుంబ కలహాలతో 95 మంది ఆరోగ్య సమస్యలతో 74 మంది, ఇతర కారణాలతో 132 మంది మొత్తం 301 మంది ఆత్మహత్య చేసుకున్నారు అలానే 2024 లో కుటుంబ కలహాలతో 100 మంది ఆరోగ్య సమస్యలతో 58 మంది ఇతర కారణాలతో 68 మంది మొత్తం 226 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఈ 2025 లో ఇప్పటి వరకూ అందిన సమాచారం మేరకు కుటుంబ సమస్యలతో 75 మంది ఆరోగ్య సమస్యలతో 58 మంది ఇతర సమస్యలతో 69 మంది మొత్తం 202 మంది ఆత్మహత్య చేసుకున్నారు

## ఘనంగా సత్య సాయిబాబా 100 వ జయంతి ఉత్సవాలు



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 23:** భక్తి, సేవాగుణాలు చాటుతూ మనకు కనిపించిన దైవం పుట్టపర్తి సత్యసాయి బాబా అని అమలాపురం ఎంపి గంటి హరీష్, ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. సత్యసాయి బాబా 100వ జయంతి మహోత్సవాలను పురస్కరించుకొని ముమ్మిడివరం మండలం అన్నపల్లి పంచాయతీ పరిధి లక్ష్మీదేవిలంక గ్రామంలో బాబా భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపి, ఎంఎల్ఏ లు పాల్గొని మాట్లాడారు.. ప్రపంచ వ్యాప్తంగా హిందూదర్మ బలోపేతానికి, శాంతియిత జీవనానికి భక్తి తత్వాన్ని చాటుతూ, అనేక సేవా, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల హృదయాలలో బాబా దైవత్వ స్థానం పొందారని పేర్కొన్నారు..

ఈసందర్భంగా బాబా 100 సంవత్సరాల పుట్టినరోజు కేక్ ను కట్ చేసి, ప్రత్యేక ఎంపీ, ఎమ్మెల్యేలు పూజలలో పాల్గొన్నారు..

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు..

# సామర్లకోటలో పోలీసులు తనిఖీలు





**పెద్దాపురం, (మనసులో మాట) నవంబర్ 23..** పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట పట్టణ పరిధిలో ఆదివారం తెల్లవారుజాము నుండి పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రధానంగా అమ్మన్నమ్మ అపార్ట్మెంట్లో తనిఖీలు నిర్వహించారు. ఇటీవల జిల్లాలో పెద్ద ఎత్తున మావోయిస్టు పట్టు పడటంతో తనిఖీలకు ప్రాధాన్యత ఏర్పడింది. పోలీసుల తనిఖీలతో ఆ ప్రాంత ప్రజల్లో ఉత్కంఠ, ఆందోళన ఏర్పడింది. అనుమానీత వ్యక్తులు, అపరిచితులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, పూర్తి వివరాలు తెలియకుండా ఎవరికి ఈ ప్రాంతాల్లో ఆశ్రయాలు కల్పించరాదని సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ కోరారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కృష్ణ భగవాన్ కోరారు. రికార్డులు లేని 11 మోటర్ సైకిళ్లను, ఇతర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అనుమానిత వ్యక్తులకు ఆశ్రయం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని కృష్ణ భగవాన్ హెచ్చరించారు. ఉదయం నుండి 10 గంటల వరకు అపార్ట్మెంట్లలో పోలీసులు పూర్తిస్థాయి తనిఖీ నిర్వహించారు.

### ఎమ్మెల్యే నెహ్రూ,నవీన్ లను కలిసిన

## రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు



**జగ్గంపేట (మనసులో మాట) నవంబర్ 23..** నూతనంగా రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన వనపర్తి వీరభద్రరావు (బద్రి) ఆదివారం జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూను, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ బద్రిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆశీస్సులతో రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకుంటున్నాను వీరి సహకారంతో పెరిక కులాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ బద్రి పార్టీ కోసం కష్టపడి పనిచేసే వ్యక్తి అని ఆయనను పార్టీ గుర్తించి గౌరవించిందని గత ఎన్నికల్లో రాష్ట్రమంతా క్యాంపెయిన్ చేస్తూ జగ్గంపేట నియోజకవర్గం లో కూడా మూడు రోజుల కేటాయించి ఇక్కడ పెరిక కులమంత ఐక్యమత్యంగా కూటమి ప్రభుత్వానికి పనిచేసే విధంగా కష్టపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి వెంకటరాజు ( చిన్న శ్రీను) గండేపల్లి మాజీ జడ్పిటిసి య ర్రంశెట్టి బాబ్జి, కిర్లంపూడి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోడే బాల, రామకృష్ణాపురం సర్పంచ్ కంత శ్రీను, వనపర్తి సాంబశివరావు, పల్లపు సుబ్బారావు, నడిశెట్టి రాంబాబు, బిజెపి జిల్లా కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ జిల్లా పెరికకుల పెద్దలు, రాష్ట్ర, జిల్లా పెరిక సాధికారక సమితి కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.



### మానవతా విలువల మూర్తి

## భగవాన్ శ్రీ సత్యసాయి

### మానవసేవే మాధవసేవగా భావించి సేవలు

### కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం

**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 23..** సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా ఆయుధాలుగా మానవ సేవయే మాధవ సేవగా భావించి సమాజానికి సేవలందించిన మహానుభావులలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అగ్రభాగాన నిలిచారని కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం అన్నారు. పట్టణం లోని బ్రాడీపేటలో శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీసత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సత్యసాయిబాబా సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాల ద్వారా ప్రేరణ పొందాలన్నారు. బాబా సూచించిన నిస్వార్థ సేవ,కరుణ, నిజాయితీ అనే విలువలు ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు తాగునీరు సౌకర్యం కల్పించారని కొనియాడారు. ఎల్లప్పుడూ సేవ చేస్తూనే ఉండాలని ఎవరిని నొప్పించకూడదు అనే సిద్ధాంతంతో శ్రీ సత్య సాయి బాబా జీవించారన్నారు. అనంతరం సత్య సాయి సేవా సమితి సమకూర్చిన దుప్పట్లను సత్యం చేతులు మీదుగా పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహసీల్దార్ బండి మృత్యుంజయరావు, ఆర్ ఐ సత్య ప్రసాద్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు మద్దాల బాపూజీ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవిల్లి శివ, కంచుమర్తి బాబురావు, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా పుట్టపర్తి సాయిబాబా

## శత జయంతి ఉత్సవాలు



**గండేపల్లి (మనసులో మాట )నవంబర్ 23..** పుట్టపర్తి సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసిన సర్పంచ్ కందుల చిట్టిబాబు. గండేపల్లి మండలం జడ్ రాగంపేట గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు ఆధ్వర్యంలో పుట్టపర్తి సాయిబాబా శతజయించి ఉత్సవాలు గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు.

మానవసేవే మాధవ సేవ అని ఇతరులకు మంచి చేయడం ద్వారా మనకి మంచి జరుగుతుందిని తెలియజేసిన మహోన్నత వ్యక్తి పుట్టపర్తి సాయిబాబా అని అన్నారు. సర్పంచ్ చిట్టిబాబు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయంలోని పుట్టపర్తి సాయిబాబా చిత్రపటం వద్ద బాబా వారికి ఊయల,కుర్చీ, పూలపాన్పులను ప్రత్యేక పూలతో అలంకరించారు. అనంతరం గ్రామంలో ప్రత్యేక మేళా తాళాలతో బాబా వారి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. అనంతరం గ్రామంలోని 250 మంది వృద్ధులకు, వికలాంగులకు, 50 వేల రూపాయలు విలువైన దుప్పట్లు, పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలోని ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు పదివేల రూపాయలు విలువైన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుల చంటమ్మ, కందుల చిట్టిబాబు దంపతులు, విజయ్, వినయ్ దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### యానాంలో ఘనంగా సత్యసాయిబాబా

## శతజయంతోత్సవాలు



**యానాం (మనసులో మాట), నవంబరు 23:** భగవాన్ శ్రీ శ్రీ శ్రీ పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు యానంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పెర్రి రోడ్ లోని సాయిబాబా మందిరం వద్ద సత్య సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర సంకీర్తన, ప్రత్యేక ఆరాధన, భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా సత్యసాయిబాబా 100వ జయంతి సందర్భంగా యానం వెంకన్న ఆలయంలో మొండి సత్యనారాయణ మాస్టారు సుమారు 200 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యానాం సత్యసాయిబాబా సేవాసమితి ప్రతినిధులు మాజేటి వెంకట సత్యనారాయణమూర్తి, చెక్కల సత్యనారాయణ, కొక్కిరిమెట్ల పుష్పావతి, గ్రంధి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ప్రమాద బీమా అందజేత



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 23:** ముమ్మిడివరం నగర పంచాయతి పరిధి లోని క్రాపచింతలపూడి గ్రామానికి చెందిన మాదాల వెంకటేశ్వరరావు, ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామానికి చెందిన కొండమంచిలి సత్యనారాయణ,ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి గ్రామానికి చెందిన వాసంశెట్టి రాఘవులు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు మంగళగిరి పద్మావతి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఎమ్మెల్సీ మరియు జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు జనసేనపార్టీ ప్రమాద బీమా 5లక్షల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మదాల శ్రీధర్,సవరపు వెంకట్,వలవల శ్రీనివాసరావు,సవరపు ప్రసాద్,రామాయణం రాజు,ఉద్దిస నాగబాబు,గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



అత్త సొమ్ము..
అల్లుడు దానం చేసినట్టు

## జగన్ కట్టిన ఇళ్లకు.. బాబు కలరింగ్

**- మాజీ ఎమ్మెల్యే సత్తి**

**అనపర్తి( మనసులో మాట) నవంబరు 23:** చంద్రబాబు లేస్తే సంపద సృష్టిస్తా, పేదరికాన్ని నిర్మూలిస్తా అంటాడు, కానీ చేసేది క్రెడిట్ చోరీ పేదల సొంతింటి కల నెరవేర్చింది వైయస్ జగనే. ఏడాదిన్నర పాలనలో పేదలకు గజం స్థలమైనా పంచిన దాఖలాల్లేవు, పట్టుమని పది ఇళ్ల నిర్మాణాలకు అనుమతులిచ్చిన పాపాన పోలేదు, కానీ కూటమి ప్రభుత్వం 3 లక్షల ఇళ్ళు నిర్మించేసిందని నిస్సుగ్గుగా ప్రకటించుకుంటోందని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తన కార్యాలయంలో ధ్వజమెత్తారు. అన్నింటిలో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం చేసిన పనులకు తామే చేసినట్టు నిస్సుగ్గుగా కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరీ చేస్తోందని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు పేదలకు ఇళ్ళు కట్టించేశామంటూ డప్పు కొట్టుకోవటం, సిగ్గుచేటని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదలందరికీ పక్కా ఇళ్ళు ఉండాలనే లక్ష్యంతో వైయస్ జగన్ ప్రభుత్వం నవరత్నాలు పేరిట పేదలందరికీ ఇల్లు పథకం అమలు చేసింది. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల ఇళ్ల స్థలాలను మహిళల పేరిట ఉచితంగా పంచిపెట్టారు. వీటి మార్కెట్ విలువ రూ. 1.15 లక్షల కోట్లు పైమాటే అని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. 2019-24 మధ్య సొంతింటి కల సాకారం చేస్తూ పేదలకు నాటి ముఖ్యమంత్రి జగన్ అండగా నిలబడ్డారు. 17 నెలల పాలనలో పేదలకు గజం స్థలం ఇవ్వకపోగా, గత ప్రభుత్వంలో ఇచ్చినవి రద్దు చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం పూనుకుంటోందని, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణాల్లో రెండు, గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున పేదలకు స్థలాలు పంపిణీ చేస్తామని టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించారు. కానీ గజం స్థలం కూడా ఇచ్చింది లేదు. పేదలకు ఇంటి స్థలాలు పంపిణీలో చంద్రబాబు విఫలమయ్యారని అన్నారు.

**మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను**

## వినియోగించుకోండి

**కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

కాకినాడ (మనసులో మాట), నవంబరు 22: మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**యాదవిధిగా...** ప్రతీ సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని వివేకానంద సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలి కోరారు.

## సఫాయి కర్మచారి యువతకు ఋణావకాశం

**కాజులూరు (మనసులో మాట) నవంబరు 23 :** మండలం లోని 26 గ్రామ పంచాయితీలలో సఫాయి కర్మచారి వృత్తిలో వున్న నిరుద్యోగ యువతకు %చీూఖఖీణజ% పథకములో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనములను సబ్సిడీ పై మంజూరు చేయుటకు దరఖాస్తులు అందించాలని ఎంపీడీవో జె రాంబాబు కోరారు ఆదివారం మండల కేంద్రమైన కాజులూరు లో ఒక ప్రకటనలో తెలుపుతూ. %చీూఖఖీణజ% పదకములో ది. 29-11-2023 న. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులముల ఆర్థిక సహకార సంఘం వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, తాడేపల్లి, అమరావతి వారు కాకినాడ జిల్లాకు మంజూరు చేసిన 3000 లీటర్ల సామర్థ్యం గల సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనముల లబ్దిదారులకు ఋణమును చెల్లించుటలో విఫలమైన లబ్దిదారులకు చెందిన సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనములు షరతుల మేరకు తిరిగి మంజూరు చేయబడునని ఆశక్తి గల, అనుభవం మరియు ఈ క్రింది అర్హతలు గల అభ్యర్థులు నేరుగా, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి ఎదురుగా గల ప్రగతి భవన్ నందు గల జిల్లా ఎస్. సి కార్పోరేషన్ కార్యాలయ ములో ది.30-11-2025 లోపుగా స్వయంగా గాని లేదా పోస్ట్ ద్వారా గాని దరఖాస్తు చేసుకొనవలసినదిగా కోరారు. అభ్యర్థుల అర్హతలు:ఆశక్తి గల అభ్యర్థులు 5 గురు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడవలెను. 5 గురు గ్రూపు సభ్యులు సఫాయి కర్మచారి సర్టిఫికేట్ లు తప్పని సరిగా కలిగి ఉండవలెను, 5 గురు గ్రూపు సభ్యులలో ఒకరికి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండవలెను. సెప్టిక్ ట్యాంక్ పథకము విలువలో సబ్సిడీ పోను మిగిలిన ఋణమును 6 శాతము వడ్డీతో 72 నెలసరి వాయిదాలలో చెల్లించవలెను .ఒక్కొక్క వాయిదా నెలకు రూ.33,064/- చొప్పున క్రమం తప్పకుండా కార్యాలయమునకు కట్టవలెను.

# పల్లె వెలుగు బస్సు-బైక్ ఢీ

## ఒకరికి మృతి - మరొకరికి తీవ్ర గాయాలు



**గొల్లప్రోలు (మనసులో మాట), నవంబరు 23:** గొల్లప్రోలు శివారు వై-జంక్షన్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలు పాలైయ్యారు. గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం కాకినాడ నుండి తుని వైపు ప్రయాణిస్తున్న పల్లె వెలుగు ఏపీఎస్ఆర్టీసీ బస్సు మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో ఎన్‌హెచ్-216 రహదారి దాటుతుండగా కత్తిపూడి నుండి పిఠాపురం వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ రెండు వాహనాలు ఒకదానికొకటి ఢీకొట్టుకున్నాయి. ఢీకొన్న వేగానికి బైక్‌పై ఉన్న ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. మోటార్ సైకిల్ బస్సు అడుగు భాగంలో ఇరుక్కుపోయింది. ఈ ఘటనలో పిఠాపురం మండలం నరసింగపురం గ్రామానికి చెందిన ఉండ్రు కృష్ణారావు అలియాస్ రాజు (40) అక్కడికక్కడే మృతి చెందారు. వెనుక కూర్చున్న పిఠాపురం పట్టణం జగ్గయ్యచెరువుకు చెందిన గంధం శ్రీను (40) తీవ్ర గాయాలు అవ్వడంతో , వెంటనే అంబులెన్స్‌లో పిఠాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

**ఐదు మూల సూత్రాలను ప్రపంచానికి బోధించిన**

# మహానుభావుడు సత్యసాయి బాబా

**జెసి - టి నిశాంతి**



**అమలాపురం (మనసులోమాట ) నవంబరు 23:** సత్యం, ధర్మం, శాంతి,ప్రేమ, అహింస అనే ఐదు మూల సూత్రాలను ప్రపంచానికి బోధించిన మహానుభావుడు భగవాన్ సత్య సాయి బాబా అని ఆయన అవతారం సందేశం ఏ ఒక్క ప్రాంతానికి, మతానికి, జాతికి పరిమితం కాలేదని అతని సందేశం మొత్తం మానవ జాతికే శాంతి మార్గదర్శక దీపికగా నిలిచిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి అన్నారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ నందు అధికారికంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను బాబా చిత్రపటానికి పూల మాలలు అలంకరించి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ ఈ పవిత్రమైన భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి వేడుకలలోపాల్గొనడం నా పూ ర్వజన్మ సుకృతంగా భావిస్తు న్నానన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జీవిత బోధనలు, ప్రేమ, సేవా స్ఫూర్తి నేటి సమా జానికి ఎంతో ఆదర్శమన్నారు. బాబా దృష్టిలో మానవ సేవే పరమావధి అనే భావనను విశేషంగా ఉండి సేవా కార్య క్రమాల పట్ల ఎంతో ప్రేరణ పొందారన్నారు. అలాగే ఈ ఉత్సవం ప్రపంచ వ్యాప్తంగా సత్య సాయిబాబా ఆశయాలతో ఎంతోమందికి మార్గ దర్శకంగా నిలిచిందన్నారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో మానవతా విలువల పట్ల సేవాభావా న్ని చూపుతూ సమాజ సేవలో ఉచిత విద్య వైద్యం, త్రాగునీటి పథకాలు అమలు ద్వారా ఎంతో గుర్తింపును సత్య సాయిబాబా పొందారన్నారు. ఈ ఉత్సవాలు బాబా ఆశయాలను, సేవా భావాన్ని, ఆధ్యాత్మిక బోధనలను ప్రముఖంగా ప్రస్తావించాయన్నారు. ప్రశాంతి నిలయం, ఇతర పవిత్ర క్షేత్రాలలో నిర్వహిం చిన ఈ వేడుకలో అనేక భక్తులు, ప్రముఖులు పాల్గొని ఆయన నిర్వహిం చిన సేవా కార్యక్రమాల పట్ల స్ఫూర్తిని పొందారన్నారు. ఈ వేడుకల ద్వారా భగవా న్ శ్రీ సత్య సాయి బాబా ఆశయాలు ప్రపంచ వ్యా ప్తంగా మరింతగా విశ్వ వ్యాప్తి చెందాయన్నారు సేవే భారతీయ నాగరికతకు మూలం ,భౌతికంగా బాబా లేనప్పటికీ ఆయన సేవా సంస్థలు రోజురోజుకు పెరు గుతూనే ఉన్నాయ న్నారు బాబా జీవితం వసుధైక కుటుంబం ఆద ర్శానికి సజీవ ఉదాహరణ అన్నారు. ఆయన చూపిన సేవ, ప్రేమ, శాంతి సూత్రా లు నేడు ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు ఈ ఉత్స వాలు సత్య సాయి బాబా జీవితాన్ని గౌరవిస్తూ, ఆయ న బోధనలను ప్రోత్సహించా య న్నారు. సత్య సాయి బాబా పేరు మీద జిల్లా ఏర్పడిందని, ట్రస్ట్ ఏర్పాటు చేసి అడ్వాన్స్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుబాటులోకి తెచ్చారని అదేవిధంగా సురక్షిత త్రాగు నీటి వ్యవస్థను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారన్నారు సత్యసాయి బాబా ట్రస్ట్ సేవలు విశ్వవ్యాపితంగా జరగడం మన రాష్ట్రానికే గర్వ కారణమన్నా రు. స్వామి చూపిన సేవా మార్గాన్ని కొనసాగిద్దామని ప్రేమను పంచదామని, మానవత్వాన్ని పరిరక్షిద్దా మన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మనందరికీ ఆరో గ్యం, ఆయురారోగ్యం, శాంతి, సద్బుద్ధి ప్రసాదించాలని ఆకాం క్షించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి,ఏవో కాశీ విశ్వేశ్వ రరావు సిబ్బంది రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.

**ట్విట్టర్ వేదికగా రోడ్డు పరిస్థితిని**

# పవన్ కు వివరించిన గ్రామస్తుడు

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి**
**కోటి 84 లక్షల 44 వేలరూపాయలు నిధులు మంజూరు చేశారు**



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 23 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం లంకాఫ్ గేదెల్లంక గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ట్విట్టర్ వేదికగా గ్రామంలో రోడ్డు పరిస్థితి దాని అవసరం గురించి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వివరించాడు. అది చూసిన పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి ఒక కోటి 84 లక్షల 44 వేల రూపాయలునిధులు మంజూరు చేసినట్లు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు ఎంపీ హరీష్ బాలయోగిలు ముమ్మిడివరం మండలం గేదెల్లంక గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్జి ఎన్ఆర్ జి ఎస్ నిధులు ఒక కోటి 84 లక్షల 44వేల రూపాయలతో గ్రామంలోని పంచాయతీరాజ్ రోడ్డు నుండి లంకాప్ గేదెల్లంక ఉత్తర వాహిని త్రివేణి సంగమం పుష్కర రోడ్డు వరకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఉంటుందని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ గ్రామం పట్ల స్పందించి అంత మొత్తం లో నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులంతా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు .

# సేవే స్ఫూర్తిగా - సమాజ సేవలో ముందుండాలి

**- గంటా ధనరాజు**



**కాజులూరు (మనసులో మాట) నవంబరు 23 :** సమాజ అభివృద్ధికి సేవే మూలాధారం అని చెప్పుకుంటూ, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలనీ విశ్రాంత సాంఘిక సంక్షేమ శాఖ కార్య నిర్వహణ అధికారి గంటా ధనరాజు అన్నారు. ఆదివారం సత్యసాయి శత జయంతి ని పురస్కరించుకుని గొల్లపాలెంలో నిర్వహించిన నగర సంకీర్తన కార్యక్రమాలలో ధనరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. సేవా కార్యక్రమాలు సమాజంలో ఎంతటి మార్పును తీసుకురాగలవో ప్రజలకు అవగాహన కల్పించారు. చలికాలం తీవ్రంగా ఉన్న ఈ రోజుల్లో పేదలకు దుప్పట్లు అందించడం ఒక చిన్న సహాయం అయినా, వారి జీవితాల్లో అది పెద్ద ఆదరణగా మారుతుందన్నారు. గంటా ధనరాజు ఆధ్వర్యంలో ఎన్నో పేదకుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం స్థానిక ప్రజల్లో సంతోషాన్ని రేకెత్తించింది. పేదల కష్టాలను మనసుతో గ్రహించి, ఓ మానవతావాది చూపాల్సిన స్పందనను ఆయన కార్యాచరణ ద్వారా నిరూపించారు. అలాగే నిర్వహించిన బారీ అన్న సమారాధన కార్యక్రమం ద్వారా అనేకమంది భక్తులకు, పేదలకు ఉచిత అన్నప్రసాదం అందించబడింది. ఈ సందర్భంగా జరిగిన సత్య సాయి భజనలతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సేవ, భక్తి, సమాజహితం ు ఈ మూడు విలువలు కలిసినపుడు సమాజం ఇంకా అందంగా మారుతుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. గంటా ధనరాజు మాట్లాడుతూ,"సేవ చేసేందుకు ధనం లేదా శక్తి అవసరం లేదనీ మనసు ఉండాలి. చిన్న సహాయం కూడా ఎవరి జీవితంలోనైనా పెద్ద మార్పుని తీసుకురాగలదనీ ప్రతి మనిషి సామాజిక బాధ్యతను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలతో గొల్లపాలెం గ్రామంలో సేవా స్ఫూర్తి మరింత చిగురించింది. యువత ఈ కార్యక్రమాల ద్వారా ప్రేరణ పొంది, సమాజ సేవలో ముందుకు రావాలి అనే సంకల్పంతో ఉన్నట్లు కనిపిస్తోంది. సంప్రదాయం, భక్తి, మానవత ు ఈ మూడు విలువలు కలిసినపుడు ఏర్పడే సేవాభావానికి గంటా ధనరాజు సేవా కార్యక్రమాలు ఒక మంచి ఉదాహరణగా నిలిచాయి. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరిగి, ప్రతి ఒక్కరి జీవితాలలో సానుకూల మార్పులు రావడం మంచి పరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపాలెం వర్తక సంఘం అధ్యక్షులు ఐరెడ్డి సత్యనారాయణ కాకి రామకృష్ణ గంట రమేష్ గొల్లపల్లి గంగారావు పెద్ద ఎత్తున సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.



# మానసిక ఒత్తిడిలో 'మగతనం'

**- హిప్నో పద్మా కమలాకర్ చే ప్రత్యేక సదస్సు -**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 23:** మానసిక ఒత్తిడిలో 'మగతనం' ఇబ్బందులకు చాలామంది లోనవుతున్నారని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మ కమలాకర్ అన్నారు. రాజమండ్రిలోని డాక్టర్ సాంబశివా రెడ్డి హాస్పిటల్ లో "మానసిక ఒత్తిడిలో 'మగతనం" అనే అంశంపై ప్రముఖ మానసిక నిపుణురాలు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సామాజికంగా 'మగాడైతే బలంగా ఉండాలి', 'భావోద్వేగాలు చూపకూడదు' అనే మాటలు ఒత్తిడిని కలిగిస్తున్నాయన్నారు. ఒత్తిడిని లోపలే దాచుకోవడం మగతనం కాదని చెప్పారు. సామాజికంగా, "మగవారు ఏడవకూడదు," "భయపడకూడదు," లేదా "బలహీనంగా కనిపించకూడదు" అనే కఠినమైన నిబంధనలు ఉన్నాయన్నారు. భర్త, తండ్రి, బాధ్యతలు వహించే వ్యక్తిగా సమాజం పెట్టే అంచనాలు ఒక పురుషుని మానసికంగా ఎంతగా అలసటకు గురిచేస్తాయో వివరించారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యం లాగే పరిరక్షించుకోవాలని తెలిపారు. 'నేను బలవంతుడిని' అన్న భావనకు బదులు 'నేను కూడా మనిషినే' అనే అవగాహన అవసరం" అన్నారు. తణుకు సైకాలజిస్ట్ డాక్టర్ పీ రమేష్ కుమార్ మాట్లాడుతూ మగవారి కన్నీళ్లకు కూడా విలువ ఉంది అన్నది ప్రపంచం వినాలన్నారు. దాంపత్య దూరం.. కనిపించని మానసిక ఒత్తిడిని పెంచుతుందన్నారు. భర్తా, భార్యల మధ్య ఉన్న అనుబంధం పురుషులకు మానసిక స్థిరత్వం ఇచ్చే ముఖ్యమైన ఆధారమన్నారు. సదస్సులో వైద్యులు, యువత, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. పురుషుల మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచే విధంగా ప్రత్యేక హెల్ప్ లైన్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమాన్ని సమన్వయించిన హాస్పిటల్ నిర్వాహకులు సునీత పాల్గొన్నవారికి ధన్యవాదాలు తెలియజేశారు.

**కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో**

# సత్య సాయి బాబా జయంతి



కాకినాడ (మనసులో మాట), నవంబరు 22: పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంప్రారంభంలోబాబాచిత్రపటానికి పూలమాలలు సమర్పించి,ఆయనసేవాతత్వాన్ని గుర్తుచేసుకున్నారు. ఆరోగ్య సేవల్లో మానవతా దృక్పథాన్ని కొనసాగింపజేయడం ఎంత ముఖ్యమో అధికారులు గుర్తుచేశారు. ఈ సందర్భంగా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, రోగుల సేవనే ప్రథమ కర్తవ్యంగా తీసుకోవాలని కాకినాడ జిజిహెచ్ సూపరింటెండెంట్ డా లావణ్య కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిజిహెచ్ జనరల్ మెడిసిన్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్లైన డా. ఎం.బి.ఆర్. శర్మ,డా. సి.ఎస్.ఎస్. శర్మ, డా.ఎస్వీ రమణ మూర్తి, రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.విష్ణువర్ధన్, డిప్యూటీ కలెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసన్, సీఎస్ఆర్ఎంవో డా.కోమల,జనరల్ మెడిసిన్ హెచ్ఓడి డా. యశోదమ్మ ,నర్సింగ్ సూపరింటెండెంట్-2 ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

**జి.వేమవరంలో ఘనంగా ప్రైవేటు విద్యాసంస్థల**

# వనమహోత్సవం



**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 23:** మండల పరిధిలోని జి. వేమవరం వేధవనంలో ప్రైవేటు విద్యాసంస్థల వనమహోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపయోగ గోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. విద్యాసంస్థలు ఆదాయ వనరులుగా కాకుండా సేవా దృక్పథంతో పని చేయాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలోని తూర్పు పశ్చిమగోదావరి విశాఖపట్నం శ్రీకాకుళం విజయనగరం చిత్తూరు జిల్లాలకు చెందిన సుమారు 300 పాఠశాలల కరస్పాండెంట్లు కుటుంబ సమేతంగా హాజరై సరదాగా గడిపారు. ఈ సందర్భంగా రోషన్ ఈవెంట్స్ నేతృతంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల, పాటలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం సామూహిక సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్ర లీగల్ అడ్వైజర్ మతుకుమిల్లి విజయ్, యూనియన్ చైర్మన్ దాసరి శ్రీనివాసరావు, మాజీ జడ్పీ చైర్మన్ దున్న జనార్దన్ రావు, కోరింగా ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ ప్రగల్లపాటి కనకరాజు, అసోసియేషన్ రాష్ట్ర జిల్లా నాయకులు, తాళ్ళరేవు మండలం ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆదినారాయణ వర్మ, ఎం బి శంకర్, బోనం శ్రీనివాస్, దూళిపూడి చంద్రశేఖర్, బాలసుబ్రమణ్యం, బాల వెంకటరమణ, కుమార్, గుబ్బల శ్రీనివాస్, ముద్దు కృష్ణ, వేణుగోపాలరావు శ్రీకాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి బాబా సేవలు యువతకు శాశ్వత ప్రేరణ

- ప్రపంచ వ్యాప్తంగా సత్యసాయి సేవలు అజరామరం
- అత్యంత ఘనంగా జిల్లా స్థాయిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ






**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 23:** శ్రీ సత్య సాయి బాబా ప్రజల కోసం చేసిన సేవలు యువతకు అనుసరణీయమని జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రుడా చైర్పర్సన్ బొడ్డు వెంకట రమణ లు అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ పీవీఆర్ఎస్ సమావేశ మందిరంలో శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన, వేదపారాయణం, భజనలు, కీర్తనలు, నృత్య ప్రదర్శనలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.
జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ శతాబ్దం దాటిపోయినా సత్య సాయిబాబా ఇచ్చిన ప్రేమ, సేవ, దయ సందేశాలు సమాజాన్ని నడిపించే వెలుగులన్నారు. “సేవే పరమధర్మం” అనే సిద్ధాంతాన్ని జీవితాంతం ఆచరించి చూపిన ఆయన జీవితం అక్షయ స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ఆరోగ్య, విద్య, శుద్ధజల ప్రాజెక్టులు, పేదల సంక్షేమం, విపత్తుల సమయంలో అందించిన సహాయం వంటి సేవా కార్యక్రమాలు దేశానికే మార్గదర్శకమని ఆయన అభిప్రాయపడ్డారు. యువత తమ శక్తి, ప్రతిభ, సమయాన్ని సమాజ సేవలో వినియోగిస్తే దేశ అభ్యున్నతి మరింత వేగవంతం అవుతుందని సూచించారు. చిన్న సేవ కూడా గొప్ప మార్పుకు దారితీస్తుందని అన్నారు. శత జయంతి సందర్భంగా అందరూ సేవా సంకల్పం చేసుకోవాల్సిన సందర్భమని పిలుపునిచ్చారు. సభాధ్యక్షుడు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పుట్టపర్తి వంటి వెనుకబడిన ప్రాంతాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టింది సాయి బాబా సేవలేనన్నారు. గురుకుల విద్య తమ జీవితానికి వ్యక్తిగతంగా మార్గదర్శకమైందన్నారు. రాష్ట్ర పండుగగా శత జయంతి వేడుకలను ప్రభుత్వాలు ఘనంగా నిర్వహిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ భారతీయత సారాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనుభావుడు సత్య సాయి బాబా అని తెలిపారు. 140 దేశాల్లో ఆయన సేవా కార్యక్రమాలు నడుస్తుండటం విశ్వసేవకు నిదర్శనమని అన్నారు. మాతృభాష పట్ల మమకారంగా తెలుగులోనే ఉపన్యాసాలు ఇచ్చిన సాయి బాబా ప్రశంసనీయున్నారు. రుడా చైర్మన్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వాల కంటే ముందుగా తాగునీరు, విద్య, వైద్యం వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి సాయి బాబా లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు. సత్య సాయి గురుకులం కరస్పాండెంట్ ఏ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ ప్రేమ, సేవ అనే రెండు విలువలను జీవితాంతం ఆచరించి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు సత్య సాయి బాబా అన్నారు. ఉచిత విద్య, వైద్యం, తాగునీరు వంటి సేవలను సాయి సెంట్రల్ ట్రస్టు అందిస్తున్నట్లు వివరించారు. ప్రిన్సిపాల్ కే గుర్రయ్య మాట్లాడుతూ సత్య సాయి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం అభినందనీయమని తెలిపారు. అన్ని మతాల సారం ఒకటేనని, బాబా బోధనల సారాంశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ సుబ్బరాజు, ఇంచార్జి డీఆర్వో ఎస్ భాస్కర్ రెడ్డి, సత్య సాయి గురుకులం కరస్పాండెంట్ ఏ శ్యామ్ సుందర్, ప్రిన్సిపాల్ కే గుర్రయ్య, సంగీతా కళాశాల ప్రిన్సిపాల్ పసుమర్తి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, సీపీఓ ఎల్ అప్పలకొండ, జిల్లా పంచాయతీ అధికారి వీ శాంతమణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కేవన్ జ్యోతి , గురుకుల పాఠశాల విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క వ్యక్తి సమాజంలో సేవ చేయాలి

### కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ మనసులో మాట నవంబర్ 23..** భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని ప్రతి వ్యక్తి సమాజంలో సేవ చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు ఆదివారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం, వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం మరియు భగవాన్ శ్రీ సత్యసాయి సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ప్రతి వ్యక్తి సేవ కార్యక్రమాలు చేయాలన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాబా ఆధ్యాత్మిక బోధనలు మరియు మానవతా దృక్పథంతో అందించిన సేవా కార్యక్రమాలతో ప్రతిరోజు ప్రసిద్ధి చెందారని, చిన్నతనంలోనే తన ఆధ్యాత్మిక మిషన్‌ను ప్రకటించి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ అనే సూత్రాల ద్వారా మానవాళిని ఆధ్యాత్మికంగా పునరుజ్జీవింపజేయాలనే సంకల్పంతో విశ్వవ్యాప్తంగా తన బోధనలు, సేవలు చేయడం జరిగిందని కొనియాడారు.

కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు) మాట్లాడుతూ సత్య సాయి బాబా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, విద్యా, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా చేపట్టిన సేవలు నేటికీ కొనసాగుతున్నాని తెలిపారు. అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి గొప్ప కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తి నందు బాబా ప్రశాంత నిలయము ఆశ్రమాన్ని స్థాపించారు. పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించడం, గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టులు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన అనేక మందిని ప్రేరణగా నిలిచారని అన్నారు. సత్యసాయి సేవా సమితి సభ్యులు కె .అశోక్ కుమార్, డా.డి ఎన్ ఆర్ శ్యామల , సాయిబాబా జీవిత విశేషాలు ఆయన యొక్క విశిష్టతను సభికులకు తెలియజేశారు. తొలుత భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. సాయి బాబా భక్తులు భజనలు, భక్తి కీర్తనలు పలువురు సాయి సేవా బృందం గానం చేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జె.వెంకటరావు, డ్రామా పీడీ ఎ.వెంకట లక్ష్మీ, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్. శ్రీధర్, సమాచారం పౌర సంబంధాల అధికారి డి. నాగార్జున, కలెక్టర్ పరిపాలన అధికారి రామ్మోహన్, సత్యసాయి సేవా సమితి సభ్యులు కె .అశోక్ కుమార్, డా.డి ఎన్ ఆర్ శ్యామల , పలువురు సత్యసాయి సేవా సమితి సభ్యులు, పలువురు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెకుముకి జిల్లా స్థాయి సంబరాలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 23:** రాజమహేంద్రవరం లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి జిల్లా స్థాయి సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రైవేట్ పాఠశాల విభాగంలో శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ (రాజానగరం మండలం), ప్రభుత్వ పాఠశాల విభాగంలో పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సీతానగరం మండలం రఘుదేవపురం) విజేతలుగా నిలిచాయి.

**విజేతల వివరాలు..**

**ప్రథమ బహుమతి...**

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ (రాజానగరం మండలం) విద్యార్థులు పీ భాను, ప్రతాప్, సాయి, సంపత్, ఏ సాయి, ప్రణీత్ చేజిక్కించుకున్నారు.

**ద్వితీయ బహుమతిని**

స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ (కొవ్వూరు మండలం) విద్యార్థులు కేవీపీ సత్యనారాయణ, సీహెచ్ అన్నవరం, కే కూచితా రాణి పొందారు. తృతీయ బహుమతి శ్రీ గౌతమి గాంధీపురం స్కూల్ రాజమహేంద్రవరం విద్యార్థులు సాధించారు.

**కన్సోలేషన్ బహుమతిని**

శ్రీ అన్నపూర్ణ విద్యానికేతన్ (ఉండ్రాజవరం) విద్యార్థులు బీఎల్ సంజన, బీ తేజ, డీ జాహ్నవి, దేవరపల్లి భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పీ శరణ్య, పీఎం లక్ష్మి, జే మనస్వి కి లభించాయి. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో..

ప్రథమ బహుమతి పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (రఘుదేవపురం) విద్యార్థులు పీ సురేఖ, కే నందినీదేవి, ఎం భువనేంద్ర కుమార్ పొందారు. ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ స్కూల్ గోకవరం విద్యార్థులు జ్యోతి సందీప్, సత్య గౌతమ్, గణేష్ కు లభించాయి. తృతీయ బహుమతి ఏకేఆర్జీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఏ జస్వంత్, ఎం హేమచంద్ర, టీ రత్న మనల్, కన్సోలేషన్ బహుమతిని జిల్లా పరిషత్ హైస్కూల్ (రాజానగరం మండలం) విద్యార్థులు కే శ్రావణి, షణ్ముఖ ప్రియ, ఎస్తేర్ రాణి, జడ్పీ ఉండ్రాజవరం ఎంవీఎన్ జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు చరణ్, రవి, రాఘవేంద్ర, వీడీఎస్ శశిధర్, జీ భవాని సాధించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధి మెజీషియన్ సీహెచ్ శ్రీరాములు మ్యాజిక్ ప్రదర్శన విద్యార్థులను అలరించింది. వివిధ సైన్స్ విషయాలను, మ్యాజిక్ అంశాలను ఆయన విద్యార్థులకు సవివరంగా మ్యాజిక్ ద్వారా వివరించారు. సైన్స్ రిసోర్స్ పర్సన్ బీవీఎల్ఎన్ ఆనంద్ బాబు ఖగోళ అంశాలను విద్యార్థులకు ఆసక్తికరంగా వివరించారు. విజయం సాధించిన విద్యార్థులకు జేవీవీ జిల్లా అధ్యక్షుడు కే భీమయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్ రవిబాబు, గౌరవ అధ్యక్షుడు వై పైడియ్య, ఎం మల్లికార్జునరావు, కోశాధికారి జీ తాతారావు, కార్యదర్శులు వసంతరావు, చిలుకూరి శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి జీవీ నెహ్రూ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్ నిశ్చల్, బీ గోపాల్, డీ జార్జి ప్రసాద్ పాల్గొన్నారు.

## పిఠాపురంలో సత్యసాయి శత జయంతి వేడుకలు



**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 23:** దేశవ్యాప్తంగా సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు జరుగుతున్న తరుణంలో పిఠాపురంలో రెండు రోజులు పాటు సత్యసాయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బొజ్జ వారి తోట ప్రాంతంలో గల శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం అన్నదానం,వస్త్రధానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు ముందుగా నారాయణ దానం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, మహా రుద్రాభిషేకం చేపట్టారు. ఈ వేడుకల్లో సత్యసాయి సేవా కార్యక్రమాలను స్మరించుకుంటూ పేదలకు వస్త్ర అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా 500 మంది పేదలకు వస్త్రాలను అందజేసినట్లు, అదే విధంగా 1000 మందికి అన్నదానం నిర్వహించినట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. సత్యసాయి బాబా చూపిన సేవా మార్గంలోనే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన సమన్వయ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ , వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు ఐదవ వార్డ్ కౌన్సిలర్ బొజ్జ రామయ్య, (పెద్దకాపు), జనసేన నాయకులు గరగ బాబి, ఓదూరి నాగేశ్వరరావు, బిజెపి నాయకులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుంది

### ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**అనపర్తి (మనసులో మాట) నవంబరు 23:** తూర్పు గోదావరి జిల్లా అనపర్తి శ్రీ రామారెడ్డి జెడ్పి ఉన్నత పాఠశాలలో వికాస ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను ఆదివారం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ముందుగా పుట్టపర్తి సత్య సాయిబాబా శత జయంతి సందర్భంగా సత్య సాయిబాబా చిత్రపటం వద్ద పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారని, మెగా డీఎస్సీ నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు సంబంధించి 35 కంపెనీలు పాల్గొని 1500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మనోవికాసానికి విజ్ఞాన విహార యాత్రలు తోడ్పడతాయి

### - ప్రధాన ఉపాధ్యాయుడు కోళ్ల రాంబాబు -



**రౌతులపూడి, (మనసులో మాట) నవంబర్ 23..** కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన పిఎంశ్రీ విజ్ఞాన విహారయాత్ర భాగంగా రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజమహేంద్రవరం లో ఉన్న రాజమహేం ద్రవరం విజ్ఞాన కేంద్రం, ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్, రోడ్ కం రైల్వే బ్రిడ్జ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు కోళ్ల రాంబాబు వీటి యొక్క వివరాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కోళ్ళ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసానికి ఇటువంటి విజ్ఞాన యాత్రలు తోరపడతాయని కోళ్ళ రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ సలీం, ఉపాధ్యాయులు చిన్ని బాలాజీ, రాంప్రసాద్, జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుర్ల కృష్ణవేణి, వరప్రసాద్, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభం

**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 23:** ముమ్మిడివరం నగర పంచాయతీ పదో వార్డులో నూతనంగా నిర్మించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ నుప్రభుత్వ విఫ్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు,ఎంపీ హరీష్ మాధుర్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ కమిషనర్ పి.రవివర్మ, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, చెల్లి అశోక్, దాట్ల పృధ్వీరాజు, గోలకోటి దొరబాబు, ఎం.బాలకృష్ణ,తాడి నరసింహారావు దాట్ల బాబు,కట్టా సత్తిబాబు అడబాల సతీష ,సరిపెల్ల శ్రీను రాజు, మాదాల బుజ్జి, పొద్దోకు బాలు, బోణం కృష్ణ, విళ్ళ వీరాస్వామ నాయుడు, గొల్లపల్లి గోపి, దివి విజయ్, ఎస్.ఎం.ఎస్.ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది , ఎ.ఇ. కె.శ్రీనివాస్, కూటమి నాయకులు , కార్యకర్తలు, ప్రజలు, సచివాలయ, మెప్మా మరియు నగర పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ.అర్.సి.ఎస్ ఆధ్వర్యంలో లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ నిరసన



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 23..** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలు జీ.వో ను వ్యతిరేకిస్తూ ఆదివారం నాడు జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏ.పీ. ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ లేబర్ కోఢ్ లు అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రతి సంవత్సరం పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం, కార్మికుల సమస్యల ప్రస్తావన చేసే లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహణ 2015 నుంచి మానేసి తన వర్గ స్వభావాన్ని చూపించుకుందన్నారు. గతంలో 100 మంది పనిచేసే పరిశ్రమల మూసివేతకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి చట్టం స్థానంలో లేబర్ కోడ్లలో 300 మందిలోపు పనిచేసే పరిశ్రమలు ప్రభుత్వ అనుమతి లేకుండా లే ఆఫ్, లాక్ ఔట్ చేసి కార్మికుల వేతన బేరసారాల సందర్భంగా పరిశ్రమ మూసివేసి, కార్మికుల పోరాటాలను నిరుగార్చేందుకు సహకరిస్థాయని విమర్శించారు. ప్రమాదాల సందర్భంగా ప్రిన్సిపల్ ఎంప్లాయర్ అయిన యజమానికి పరిహారం చెల్లించే భాద్యత నుండి తీసివేసిందని, ఆన్ లైన్ యాప్స్ లో పనిచేసే గిగ్ వర్కర్స్, కోటి మంది పనిచేసే ప్రభుత్వ స్కీం వర్కర్లను కార్మికుల నిర్వచనం నుండి లేబర్ కోడ్లు తొలగించాయని, అన్ని చట్టాలు అమలుచేస్తున్నట్లు యజమాని సొంత పూచీకత్తు ఇస్తే ఎటువంటి చెకింగ్ చేయకుండా చట్టం చేసారని, ఈ 4 లేబర్ కోడ్లు కార్మికుల హక్కుల పాలిట ఉరితాడుగా మరతాయని, నయా బానిసలుగా మారకముందే కార్మికులందరూ ఐక్యంగా బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై రాజకీయ పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగవల్లి నగర్ నాయకులు డాన్ శీను, సోమరాజు, దేవి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అమరేశ్వరుని కార్తీక మాస ఆదాయం రూ. 1 కోటి 57 లక్షల 82 వేల 956



**పల్నాడు నవంబర్ 23,(మనసులో మాట):** పంచారామ క్షేత్రమైన అమరావతిలోని శ్రీ బాల చాముండిక సమేత శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానము కార్తీక మాసం సందర్భంగా వచ్చినటువంటి ఆలయ ఆదాయం ప్రత్యేక దర్శనములు ద్వారా: 46,86,050/- కార్తీక మాసము అభిషేకముద్వారా:14,91,900/-కార్తీక మాస పరోక్ష నిత్యాభిషేక పూజ ద్వారా:- 13,95,000/- లడ్డు ప్రసాదము ద్వారా:- 20,40,495/- అన్నదానము విరాళములద్వారా:-6,37,384/-లక్షబిల్వార్చన ద్వారా:- 3,02,900/-విరాళములు, ఇతర సేవలు అన్నీ కలిపి: 1,95,425/- హుండీలద్వారా:-50,33,802/-మొత్తం ఆదాయం:- 1,57,82,956/- వచ్చిందని, హుండీల లెక్కింపు కార్యక్రమంలో సహాయక కమిషనర్ , కార్య నిర్వహణ అధికారి ఈవో రేఖ పాల్గొన్నారు.

## ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసిన నల్లమిల్లి మనోజ్ రెడ్డి



**అనపర్తి ( మనసులో మాట) నవంబరు 23:** అనపర్తి శ్రీ రామారెడ్డి జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో ఆదివారం జరిగిన మెగా జాబ్ మేళాలో, ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసిన టిడిపి యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## తాళ్ళరేవులో ఘనంగా యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశం

**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 23:** ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తాళరేవు మండల శాఖ మండల కౌన్సిల్ సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నామన వెంకాయమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్లో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు తాతారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఉభయ గోదావరి జిల్లాల మాజీ ఎమ్మెల్సీ ఇల్ల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా శాఖను ప్రయోగశాలగా మార్చాయన్నారు. ప్రపంచ బ్యాంకు నిధుల కోసం అనేక ఉచిత పథకాలను అమలు చూస్తున్నారన్నారు. తాళ్ళరేవు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 47శాతం మంది పిల్లలు చదువుతుంటే, ప్రైవేట్ స్కూల్స్ లో 53 శాతం మంది విద్యనభ్యసిస్తున్నారన్నారు. దీనిని బట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధంగా వ్యవహరిస్తున్నాయో అర్ధమవుతుందన్నారు. తొలుత పలువురు ప్రముఖులు, అమర వీరుల మృతికి సంతాపం తెలియజేశారు. యూటీఎఫ్ నాయకులు సూరిబాబు, ఇల్ల సాయిబాబా, ఐ ప్రసాదరావు, వీరేంద్ర, నాగమణి, దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు పిజిఆర్ఎస్ కార్యక్రమం



**పిఠాపురం, ( మనసులో మాట )నవంబరు 23..** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కార్యక్రమం ఈరోజు పిఠాపురం పట్టణంలో పాత బస్టాండ్ వద్దగల పాడా కార్యాలయంలో జరుగుతుందని ప్రాజెక్టు డైరెక్టర్ చైత్ర వర్షిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబరు 24వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో అర్జీదారులు వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ పిజిఆర్ఎస్కు నేరుగా హాజరు కాలేని వారికోసం ఆన్లైన్ లో అర్జీలు నమోదు చేసుకునేందుకు సదుపాయం ఉన్నట్లు తెలిపారు. ఆన్లైన్ లో మీకోసం ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## చట్ట ఉల్లంఘన కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



**తణుకు (మనసులో మాట) నవంబర్ 23..** ఇటీవల తణుకు పట్టణంలో కొంతమంది రద్దీగా ఉండే ప్రధాన రహదారులపై పుట్టినరోజు పేరిట బాణాసంచా కాల్చి ప్రజలకు వాహనదారులు, వ్యాపారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి ఇబ్బందులు కలిగించిన సంఘటనపై తణుకు పట్టణ పోలీస్ వారు సదరు పుట్టినరోజు వేడుకలు పేరుతో ప్రజలను అసౌకర్యం నకు గురి చేసిన వారిని గుర్తించి అదేరోజు పోలీస్ స్టేషన్ కు పిలచి కౌన్సిలింగ్ నిర్వహిం చారు. ఈ మేరకు వారిపై న్యూసెన్స్ కేసు నమోదు చేసారు. సదరు పుట్టినరోజు వేడుకలు చేసుకొంటున్న వారి పేరెంట్స్ ను పోలీస్ స్టేషన్ కు పిలచి చేసిన చేష్టలును వారికి చూపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రజాస్వామ్య విలువలను, ప్రజా శాంతి భద్రతను భంగపరిచే ఇటువంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని, ఎవరు అయినా చట్ట ఉల్లంఘనకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని తణుకు సిఐ ఎన్. కొండయ్య హెచ్చరించారు.

# కాలం చెల్లిన మందులతో ప్రజలను చంపేస్తారా?!

- రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతీ పది రోజులకు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తానని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే ఎక్కడ?



- కరోనా కాలంలో జగన్ ప్రభుత్వం ఎన్నో లక్షల ప్రాణాలు కాపాడారు..
- ప్రజల ప్రాణాలు అంటే మీకు అంత లోకువా?
- కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నిండు గర్భిణి మరణానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం కదా!
- ప్రస్తుత ప్రభుత్వం, యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఎక్కడ?
-ప్రజల ప్రాణాలతో ఆటలాడితే క్షమించేది లేదు - మాజీ ఎంపీ మార్గాని భరత్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 23:** కూటమి ప్రభుత్వం కాలం చెల్లిన మందులు రోగులకు ఇచ్చి చంపుతోందని, ఇటీవల కాలం చెల్లిన మందులు ఇవ్వటం వల్ల రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక నిండు ప్రాణం బలైనట్టు తెలియవచ్చిందని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. "స్థానిక ఎమ్మెల్యే ఏమి చేస్తునట్టు?.. ఉత్తర కుమారుడు వల్లే కబుర్లు చెప్పడం తప్ప ఏమిచేయడు. వెళ్ళి ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశం పెట్టడం, ప్రతీ పది రోజులకు నేను వస్తా.. మీ సమస్యలు తీరుస్తా ఇవీ మాటలు. అసలు మీ ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉందా? కాలం చెల్లిన మందులు ప్రభుత్వ దవాఖానాలలో ఉన్నాయి.. అంటే ఇంత కంటే దుర్మార్గం ఉందా? ప్రజాస్వామ్యమా! నిరంకుశత్వమా!" అని ప్రశ్నించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎనిమిది నెలల నిండు గర్భిణి మరణించారని, సరైన వైద్య సదుపాయం అందక ఒక అమాయకురాలి మరణానికి కారణం ఈ కూటమి ప్రభుత్వం కాదా..అని ఆ ప్రకటనలో భరత్ ప్రశ్నించారు. బాధ్యులను శిక్షించే చర్యలు ఏవీ?మేలుకోండి చంద్రబాబు, ప్రశ్నిస్తా అనే పవన్, కూటమి ప్రభుత్వం మేల్కోవాలన్నారు. కరోనా సమయంలో జగనన్న తీసుకున్న జాగ్రత్త, ముందస్తు చర్యల వల్ల ఎన్నో లక్షల ప్రజల ప్రాణాలు రక్షించిన ప్రభుత్వం మాది అన్నారు. సరి అయిన వైద్య రక్షణ సదుపాయం లేదనే ఉద్దేశంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అవసరాన్ని గుర్తించి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతి తీసుకు వచ్చారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే సదుద్దేశంతో వాటిని నిర్మిస్తుంటే..అవి కూడా ప్రైవేట్ పరం చేసేసి వాళ్ల మనుషులకు కట్టబెట్టే విధంగా కూటమి ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటుపరం నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం విరమించు కునే వరకూ.. ప్రజల కోసం జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైసీపీ పోరాడుతునే ఉంటుందన్నా రు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే గురించి ఎన్ని చెప్పినా తక్కువేనని, అసలు ఈయన నగరంలో ఉన్నాడా?, ప్రజల శ్రేయస్సు పట్టదా? అని భరత్ ప్రశ్నించారు. దందాలు, లిక్కర్ సిండికేట్లు, పర్సంటేజ్ ఆడియోలు, ఇసుక మాఫియా, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు వీటి మీద శ్రద్ధ తప్ప.. ప్రజల శ్రేయస్సు మీద ఏమి లేదన్నారు. సంపాదన అంతే, దొరికింది దోచుకోవడమే, రాజమండ్రి నగరాన్ని అన్ని విధాల నాశనం చేస్తున్న ఘనుడు అని ఆ ప్రకటనలో తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం ఏదైనా చేయడానికి జగనన్న పార్టీ తరపున నేను ఎప్పుడూ సిద్ధమేనని భరత్ పేర్కొన్నారు. ఇప్పటికైనా విచారణ చేయించి , దోషులకు తగిన శిక్ష విధించి, చనిపోయిన బాధితుని కుటుంబానికి తగు ఆర్థిక సహాయం అందజేయాలని భరత్ ఆ పత్రికా ప్రకటనలో కోరారు.

## 26న రాజ్యాంగ పరిరక్షణ పోరాటాన్ని విజయవంతం చేయండి

### రైతు, కార్మిక సంఘాల పిలుపు



**కాకినాడ(మనసులో మాట), నవంబరు 23:** ఈ నెల 26వ తేదీన రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని రైతు సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాలు ఉమ్మడిగా ఇచ్చిన పిలుపును కాకినాడలో జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో రైతులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, ఏఐసీసీటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు మాట్లాడుతూ, 500 రైతు సంఘాలు 13 కేంద్ర కార్మిక సంఘాలు కలిసి నవంబర్ 26వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో ఆందోళనలకు పిలుపునిచ్చిన సందర్భంగా కాకినాడ మెయిన్ రోడ్డు హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్దకు ఉదయం 10 గంటలకు కార్మికులు, రైతులు, పెద్ద సంఖ్యలో హాజరై రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం బీహార్ ఎన్నికల అనంతరం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైనవని తెలిపారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగ పోరాటం ముగిసి ఐదేళ్లు కావస్తున్న సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని నేటికీ తీసుకు రాలేదని విమర్శించారు. ప్రతి గంటకు 10 మంది రైతులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడానికి మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలే కారణమని ఎద్దేవా చేశారు. కేవైసీ పేరుతో ఉపాధి హామీ కార్మికులను 23 లక్షల మందిని తొలగించారని, తక్షణం పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు అమలు నిలుపుదల చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పెంచి రోజుకు 600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా కోశాధికారి మల్కా రమణ ఐఎఫ్టియు జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, రఘువులు, ఏఐఎఫ్టియు మడికి సత్యం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే భావి భారత పౌరుల్ని తీర్చిదిదే శక్తి

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు






**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 23..** భావి భారత పౌరుల్ని తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎస్టీయూ విద్యా భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి, మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని,ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉంటే, విద్యార్థులు కూడా ఆదర్శవంతులుగా ఎదిగి మంచి సమాజ నిర్మాణానికి దోహదపడతారని పేర్కొన్నారు. 2019కు ముందు ఎస్టీయూ ప్రతినిధులు స్థల మంజూరుకు విజ్ఞప్తి చేయడంతో స్థలం, రూ.5లక్షల గ్రాంట్ అప్పట్లో మంజూరైందని. ప్రభుత్వం మారడంతో ఆ గ్రాంట్ నిలిచిపోయిందని. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎస్టీయూ సభ్యులు కలవగా, దాత వంటిపల్లి పాపారావు స్థలాన్ని, భవన నిర్మాణానికి, రూ,లక్ష విరాళం అందించారు. రూ.3లక్షల ప్రభుత్వ గ్రాంట్ మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బ్రాహ్మణ సంఘం కోసం భవన స్థలం మంజూరుపై గ్రామ పెద్దలు, అధికారులు సహా సంబంధిత వారితో ఇప్పటికే చర్చించినట్లు తెలిపారు. ఎస్టీయూ జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ మాదే రాజగోపాల్ పదవీ విరమణ సందర్భంగా ఆయను సన్మానించారు. తరువాత ఎమ్మెల్యే ఆర్ఎంపీ డాక్టర్ల భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉభయ రాష్ట్రాల్లో డాక్టర్ పండేటి సేవలు అమోఘం

### ఎంపీ, ఎమ్మెల్యే ప్రశంసలు



**ఐ. పోలవరం,( మనసులో మాట) నవంబర్ 23..** స్వచ్ఛమైన మంచినీటిని ప్రతి కుటుంబానికి అందించాలనే లక్ష్యంతో తెలుగు ఉభయ రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ లో 45 గ్రామాల్లో ప్రతి నెల 50 లక్షల రూపాయలతో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఇతోదికమైన సేవలు అందిస్తున్న ప్రవాస భారతీయుడు చిత్తూరు జిల్లాకు చెందిన డాక్టర్ పండేటి భూపతిరాజుచెందిన ఎడాప్ట్ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా విస్తరిస్తున్న సేవలు అమోఘం, అజరామమని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు బుచ్చిబాబు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానందులు ప్రశంసించారు. ఆదివారం మురమళ్ళలో డాక్టర్ పండేటి భూపతి రాజు ఐ ఎన్ సి అమెరికా ఎడాప్ట్ విలేజ్ పథకం ద్వారా స్వచ్ఛందంగా మురమళ్ళ గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు స్వగ్రామమైన మురమళ్ళ గ్రామంలో మంచినీటి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ మంచినీటి వాటర్ ట్యాంకును ఇక్కడ ఏర్పాటు చేసేందుకు గ్లోబల్ ఫౌండేషన్ ఆఫ్ ఐ ఎన్ సి సంస్థ కోనసీమ జిల్లా ప్రతినిధి నడింపల్లి వెంకటరామరాజు నిర్విరామ కృషి చేశారు. ఈ వాటర్ ప్లాంట్ ను స్థానిక బైర్రాజు ఫౌండేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆదివారం ఎం.పీ గంటి హరీష్ మాధుర్ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానందలు వివిధ విభాగాలను అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గ్లోబల్ ఫౌండేషన్ లైసెన్స్ ప్రతినిధి పివిఆర్ వర్మ అధ్యక్షతన సభ జరిగింది. సభలో ఎంపీ ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎం.పీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రజల దాహార్తిని తీర్చేందుకు డాక్టర్ పండేటి భూపతి రాజు గ్లోబల్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరువలేనిమన్నారు. కోనసీమ జిల్లాలో లంక ప్రాంతాల ప్రజలకు కూడా స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు డాక్టర్ పండేటి భూపతి రాజు గ్లోబల్ ఫౌండేషన్ ఆఫ్ ఐ ఎన్ సి సంస్థ ముందుకు వచ్చి సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుత్తుల సాయి, మండల టిడిపి అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, టిడిపి నాయకులు తాడి నరసింహారావు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు నడింపల్లి వెంకటరామరాజు, మురమళ్ళ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి పివిఆర్ వర్మ, రాష్ట్ర తెలుగు యువత సీనియర్ ప్రతినిధి దాట్ల పృథ్వీరాజ్, ప్రముఖ దాత, వరలక్ష్మి ఆక్వా ఫీడ్స్ అధినేత, వ్యాపారవేత్త, నడింపల్లి సూర్యవర్మ, మురమళ్ళ బైర్రాజు ఫౌండేషన్ ప్రతినిధి జంపన భీమరాజు, టిడిపి నాయకులు నడింపల్లి సోమరాజు, గాదిరాజు లక్ష్మణరాజు, కటారి నాని, ఏళ్ల ఉదయ్,ఏలూరీసూర్యనారాయణ మూర్తి, ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులుసురేష్ వర్మ, సొసైటీ అధ్యక్షులు పలివెల త్రినాధరావు, సోషల్ యాక్టివిస్ట్ పెనుమత్స సూరిబాబు (రాంబద్ర రాజు గారి సూరి), పశువులంక టిడిపి కమిటీ అధ్యక్షులు ధూళిపూడి రాంబాబు, పలువురు క్షత్రియ ప్రముఖులు, యువ క్షత్రియ పరిషత్ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కేవలం ఐదు రూపాయలకే ఆర్ఓ ప్లాంట్ ద్వారా పది లీటర్ల పరిశుభ్రమైన స్వచ్ఛమైన తాగునీరు అందివ్వడం జరుగుతుందనిసంస్థ ప్రతినిధులు వెంకటరామరాజు, పివిఆర్ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, విప్, మాజీ ఎమ్మెల్యేలను గ్రామస్తులు క్షత్రియ పరిషత్ నాయకులు పట్టు శాలువలతో సత్కరించారు.



## కాకినాడలో ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు

**కాకినాడ (మనసులో మాట), నవంబరు 22:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని ప్రతి వ్యక్తి సమాజంలో సేవ చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. భగవాన్ శ్రీసత్యసాయిబాబాశతజయంతివేడుకలను రాష్ట్ర ప్రభుత్వంఅధికారికంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు ఆదివారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం, వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం మరియు భగవాన్ శ్రీ సత్యసాయి సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ప్రతి వ్యక్తి సేవ కార్యక్రమాలు చేయాలన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాబా ఆధ్యాత్మిక బోధనలు మరియు మానవతా దృక్పథంతో అందించిన సేవా కార్యక్రమాలతో ప్రతిరోజు ప్రసిద్ధి చెందారని, చిన్నతనంలోనే తన ఆధ్యాత్మిక మిషన్ను ప్రకటించి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ అనే సూత్రాల ద్వారా మానవాళిని ఆధ్యాత్మికంగా పునరుజ్జీవింపజేయాలనే సంకల్పంతో విశ్వవ్యాప్తంగా తన బోధనలు, సేవలు చేయడం జరిగిందని కొనియాడారు. సత్య సాయి బాబా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, విద్యా, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా చేపట్టిన సేవలు నేటికీ కొనసాగుతున్నాని తెలిపారు. అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి గొప్ప కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తి నందు బాబా ప్రశాంత నిలయము ఆశ్రమాన్ని స్థాపించారు. పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించడం, గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టులు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన అనేక మందిని ప్రేరణగా నిలిచారని అన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు( కొండబాబు)మాట్లాడుతూ సత్యసాయి బాబా విద్యా, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా చేపట్టిన సేవలు నేటికీ కొనసాగుతున్నాని తెలిపారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి సభ్యులు కే అశోక్ కుమార్, డా.డి.ఎన్.ఆర్. శ్యామల, సత్య సాయి బాబా జీవిత విశేషాలను ఆయన యొక్క విశిష్టత సబికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జె.వెంకటరావు, డ్రామా పీడీ ఎ.వెంకట లక్ష్మీ, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్. శ్రీధర్, సమాచారం పౌర సంబంధాల అధికారి డి. నాగార్జున, కలెక్టర్ పరిపాలన అధికారి రామ్మోహన్, సత్యసాయి సేవా సమితి సభ్యులు కె .అశోక్ కుమార్, డా.డి ఎన్ ఆర్ శ్యామల , పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జన సైనిక కుటుంబానికి అండగా జనసేన - నాగబాబు




**పెదపూడి, (మనసులో మాట) అక్టోబర్ 23..** జనసైనికుల కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు తెలిపారు. అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలానికి చెందిన జనసైనికుడు ఆకుల సురేష్ ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కులను నాగబాబు అందించారు. జనసేన పెదపూడి శాఖ అధ్యక్షులు అమరాధి రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నాగబాబు చెక్కును అందించారు. జనసేన అనపర్తి ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఆర్.నాగు, సహకారంతో బాధితు కుటుంబానికి 5 లక్షల రూపాయల సహాయం లభించినట్లు అమరాధి రవి తెలిపారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబు, ఇతర నేతలందరికీ అమరాధి రవి కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవు

### జగ్గంపేట ఎస్సై రఘునాథరావు



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 23..** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు వాహనదారులకు హెచ్చరించారు. ఆదివారం జగ్గంపేట గ్రామ శివారు గోకవరం వెళ్లే రోడ్డులో ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ద్విచక్ర, ఆటోలు, కార్లు ఇతర వాహనాలను నిలుపుదల చేసి డ్రైవింగ్ చేస్తున్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని దీనివల్ల ప్రాణనష్టం సంభవిస్తుందని అవగాహన కల్పించారు. వాహనదారులు బాధ్యతగా మెలగాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రఘునాథరావు పేర్కొన్నారు.

## మూడు దశాబ్దాలు దాటినా చెక్కుచెదరని స్నేహం



**పిఠాపురం (మనసులో మాట )నవంబరు 23:** పిఠాపురం పట్టణంలోని ఆంధ్ర కేసరి ప్రకాశం మున్సిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. నరసింగపురం గ్రామంలోని రావుల వారి మామిడి తోటలో 31వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను పాఠశాల రోజుల్లోని అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకుని చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల విశేషాలు, ఉపాధ్యాయులు మిత్రుల గురించిన ముచ్చట్లతో వాతావరణం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. గత 31 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులైన ఆకుల శేషగిరి, జక్కా సురేష్, నాళం రవికుమార్, మామిడి సత్య కుమారులను పూర్వ విద్యార్థులంతా అభినందించారు. ఈ సమావేశం పూర్వ విద్యార్థుల మధ్య బంధాన్ని బలోపేతం చేసిందని వారు పేర్కొన్నారు.



## జిజిహెచ్ లో వయోవృద్ధులకు ప్రత్యేక ఓపి

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 23..** 65 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ప్రతి ఆదివారం నిర్వహించే ప్రత్యేక ఓపి సేవలను ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం బి ఆర్ శర్మ ప్రారంభించారు. ఆదివారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నాలుగవ బ్లాకులో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ జె. లావణ్య కుమారి మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 65 ఏళు పైబడిన వయో వృద్ధులకు ప్రత్యేక జనరల్ మెడిసిన్ ఓపి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఆదివారం విశ్రాంతి జనరల్ ఫిజీషియన్లు అయిన వైద్యులు ఒక్కొక్క ఆదివారం ఒక్కొక్క డాక్టర్ వచ్చి వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఉచితంగా రక్త పరీక్షలు, ఎక్స్ రే తీయడంతో పాటు ఉచితంగా మందులు కూడా అందివ్వనున్నట్లు తెలిపారు. నేటి బిజీ సమయంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు సెలవు దినమైనందున కుటుంబ సభ్యులు వయోవృద్ధులను తీసుకువచ్చి వైద్య సేవలు పొందుతారనే భావంతో ప్రతి ఆదివారం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం వయోవృద్ధులకు జనరల్ మెడిసిన్ ఓపి నిర్వహించాలన్న ఆలోచన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారిదన్నారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో ఆమె రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఉభయగోదావరి జిల్లాల నుంచి కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి ప్రతిరోజు 3,500 మంది పైబడి వైద్య పరీక్షల కోసం వస్తారన్నారు. ఇంత రద్దీగా ఉండే ఆసుపత్రిలో 65 ఏళ్ల పైబడిన వయోవృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలని నిర్ణయించడం ఆమె మానవతా దృక్పథానికి నిదర్శనం అన్నారు. ప్రతి ఆదివారం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 4వ బ్లాకులో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. 65 ఏళ్లు పైబడిన వారికి మాత్రమే వైద్య సేవలు లభించనున్నాయని అన్నారు. వైద్య సేవలు పొందే రోగులు ఆధార్ కార్డును విధిగా తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సి ఎస్ ఎస్ శర్మ ,డాక్టర్ రమణమూర్తి తదితర వైద్యులు ,ఆరోగ్య సిబ్బంది సీనియర్ సిటిజన్స్ సంఘ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**- ఏఐసీసీ పరిశీలకులు ఆలి మెది.**

**- ఆలిమేది నీ మర్యాద పూర్వకంగా కలిసిన ధర్నాలకోట.**



**ప్రత్తిపాడు ( మనసులోమాట) నవంబరు 23.** కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో బలుపేతం చేయాలని ఏఐసీసీ పరిశీలకులు ఆలి మెది కార్యకర్తలకు సూచించారు. ఆదివారం కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ధర్నాలకోట శ్రీను ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకు లందరూ కలిసి కట్టుగాపార్టీవిజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్య కర్తలందరికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని ఎవరు కూడా నిరుత్సాహం చెందవద్దని అలీ మేది తెలిపారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మొయ్యేటి సూర్య ప్రకాష్, పార్టీ నాయకులు కొప్పన కోటేశ్వరరావు,కొల్లు వీర గణేష్ అలీ మేది ను కలిసి న వారిలో ఉన్నారు.

### జిల్లాలో ఉపముఖ్యమంత్రి పర్యటనకు

# పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు





**ఏలూరు, నవంబరు, 23(మనసులో మాట)** ఏలూరు జిల్లాలో ఈనెల 24వ తేదీ (రేపు) సోమవారం తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఐ.ఎస్. జగన్నాధపురం ఆదివారం అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 24వ తేదీన కొయ్యలగూడెం మండలం రాజవరం, ద్వారకాతిరుమల మండలం ఐ.ఎస్. జగన్నాధపురం లలో పలు అభివృద్ధి కార్యక్రమాల లో పాల్గొంటారన్నారు. ఉపముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో ఏటువంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాజవరం, ఐ.ఎస్.జగన్నాధపురం లలో ఉప ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలకు సంబంధించి ఆయా ప్రదేశాలలో అధికారులు చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హెలిప్యాడ్ దిగి, తిరిగి వెళ్ళేంతవరకు కట్టుదిట్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు. భారీకేడింగు, ఐరన్ మెస్ లు పక్కాగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. పార్కింగు ప్లేస్లు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.

## పిఠాపురంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**భారత విద్యార్థి ఫెడరేషన్ 30వ జిల్లా మహాసభలు - విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి**



**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 23:** విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) 30 వ జిల్లా మహాసభలు ఈనెల 29, 30 తేదీల్లో పిఠాపురంలో జరుగుతున్నట్లు జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు తెలిపారు. పట్టణంలోని ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పిఠాపురం పట్టణంలోని అంబేద్కర్ భవన్ నందు జిల్లా మహాసభలు నిర్వహించబడతాయని జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో విద్యాసంస్థల్లో వస్తున్న మార్పులు అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ అని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతు న్నట్లు తెలిపారు. విద్యారంగంలో గల పలు సమస్యలను విద్యార్థులే స్వయంగా పరిష్కరించుకోవాల న్నారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ఎస్ఎఫ్ఐ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు లోవరాజు సత్యం, సిద్ధు, బాలికల కన్వీనర్ చిన్ని, పిఠాపురం మండల నాయకులు కరుణాకర్, శశి జాన్,రాము, తేజశ్రీ,రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్త కుటుంబానికి జనసేన పార్టీ అండ గా ఉంటుంది

**ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు**



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 23..** స్థానిక 5వార్డ్ చెందిన నానాజీ గత కొద్ది రోజుల క్రితం ఆట్ల సత్యనారాయణ ద్వారా జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది ఉన్నారు. వారు ఈ మధ్యకాలంలో మృతి చెందగా ఆట్ల సత్యనారాయణ ద్వారా జనసేన పార్టీ దృష్టికి తీసుకువెళ్లి ఆదివారం మంగళగిరిలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదగా ఐదు లక్షల రూపాయల చెక్కును మృతి చెందిన నానాజీ సతీమణి క్రాంతికి అందజేయించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి(బాబు) చెక్క సత్తిబాబు వారి సతీమణి దేవి,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు పరీక్షలు విజయవంతం



**రంపచోడవరం( మనసులో మాట( నవంబర్ 23..** జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల ముసురుమిల్లి (రంపచోడవరం)లో జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు పరీక్షలు నిర్వహించడం జరిగింది. చెకుముకి సైన్స్ సంబరాలులో ప్రభుత్వ పాఠశాల విభాగంలో మొదటి బహుమతిగా ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల రాజవొమ్మంగి, రాజవొమ్మంగి మండలం ద్వితీయ బహుమతి గిరిజన సంక్షేమ బాలిక ఉన్నత పాఠశాల దామనపల్లి దేవీపట్నం మండలం, తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొంటు వానిపాలెం అత్యధికల మండలం ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతిగా హొసన్నా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వేటమామిడి అడ్డతీగల మండలం ద్వితీయ బహుమతిగా లెనోరా హై స్కూల్ రంపచోడవరం రంపచోడవరం మండలం స్థానాలు కైవసం చేసుకోవడం జరిగింది. జిల్లాస్థాయిలో విజేతలైన ప్రభుత్వప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులుగా మెమెంటోస్, ప్రశంసాపత్రము, ప్రతి పాఠశాల ఉపాధ్యాయులకు జ్ఞాపికలు కీ.శే.మంపా సోమరాజు సన్యాసమ్మల జ్ఞాపకార్థం వారి కుమార్తె మంపా శాంతి ప్రియ ఎస్ ఏ (పి ఎస్ ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజవొమ్మంగి వారి ఆర్థిక సహాయంతో మెమెంటోస్ మరియు మెడల్స్, జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు టీ. బొజ్జియ్య, గౌరవ అధ్యక్షులు విశ్వ రాజు,ఉపాధ్యక్షులు శారపు చిన్న బాబు,కారం శ్రీను, కోశాధికారి నెరం వెంకటరమణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కారం సూరిబాబు, రంపచోడవరం యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సనాతన బాబు, వెంగళరావు, దేవీపట్నం మండల అధ్యక్షులు కుంజం శ్రీనివాస్ దొర, మారేడుమిల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్, కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి బాలరాజు, డిప్యూటీ వార్డెన్ విజయ రాజారావు, జిల్లాలోనిపాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు 42 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరైనారు.

## ప్రత్తిపాడు సిఐ బి. సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో కార్డెన్ సర్చ్



**ఏలేశ్వరం (మనసులో మాట) నవంబర్ 23..** భారత దేశంలో జరుగుతున్న ఉగ్రదాడులు మావోయిస్టు కార్యకలాపములు నేపథ్యంలో కాకినాడ జిల్లా ఎస్పీజి బిందు మాధవ్ ఆదేశాలమేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు పర్యవేక్షణలో కార్డెన్ సర్చ్ ఆదివారం సాయంత్రం చేపట్టారు. ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోని ఏలేశ్వరం మండలం దిబ్బల పాలెం పరిసర ప్రాంతంలో సి ఏ ఎస్ ఓ (కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ) తనిఖీలు నిర్వహించారు. ఏలేశ్వరం పట్టణంలో గత ఆరున్నర సంవత్సరాలుగా గంజాయి బ్రౌన్ షుగర్ వంటి వాడకం యువతలో ఎక్కువై ఉండి విచ్చలవిడిగా గ్రామంలో యువత ప్రక్కదారులు పట్టడంతో పోలీసులు చర్యలు చేపట్టడం జరుగుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిలోని భాగంగానే ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు నేతృత్వంలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు, అన్నవరం సబ్ ఇన్స్పెక్టర్లు రామ లింగేశ్వరరావు, లక్ష్మీకాంతం, శ్రీహరి బాబు, శ్రీ ప్రసాద్ ల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. పోలీస్ సిబ్బందితో ఎస్పెలు బృందలుగా ఏర్పడి గ్రామంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సరియైన పత్రములు లేని 45 మోటార్ సైకిల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్త ప్రాంతాల నుండి వచ్చి నివాసము ఉంటున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అసాంఘిక అనైతిక కార్యక్రమాలు పాల్పడుతున్న వారి పైన ప్రత్యేక దృష్టి సారించారు. స్థానిక యువతకు హెల్మెట్స్ వాడకం, డ్రైవింగ్ లైసెన్సులు, మోటార్ వెహికల్ యాక్ట్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు సర్కిల్ పోలీసులను స్థానిక ప్రజలు భద్రత పట్ల జిల్లా ఎస్పీ తీసుకున్న చర్యలను పలువురు అభినందించారు. కూటమి ప్రభుత్వ యోచన పట్టణాలు పల్లెలు శాంతియుత వాతావరణంలో క్రమశిక్షణ అయిన జీవితాన్ని ప్రతి ఒక్కరూ అనుభవించాలనే దృక్పథంతో కార్డాన్ చర్చలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాక ఇటీవల మావోయిస్టులు దండకారణ్యం నుండి జనారణ్యం లోనికి రావడం వారిని అరెస్టు చేయడం అంతేకాక చత్తీస్గఢ్ ఆంధ్ర తెలంగాణ బోర్డర్ లో ఉన్న టైగర్ క్యాంప్ అడవుల్లో మావోయిస్టులనేతల ఎన్కౌంటర్ తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని తరచూ పోలీస్ కార్డాన్ చర్చలు జరుగుతాయని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఏలేశ్వరంలో కార్డాన్ చర్చ్ జరిగినట్లుగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు



### అగ్ని ప్రమాద కుటుంబానికి

## రూ. 20 వేలు ఆర్థిక సహాయం

**నిత్యవసరాలు అందజేత**

**రామచంద్రపురం(మనసులో మాట)నవంబర్ 23..** ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లుతో పాటు సర్వం కోల్పోయిన ఒక కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకెళితే రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలోని కోట గ్రామానికి చెందిన గంగుమళ్ల ధర్మయ్య గృహం అగ్నిప్రమాదంలో కాలిపోయింది. కట్టుబట్టలతో, నిలువ నీడలేని పరిస్థితి. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విచారం వ్యక్తం చేస్తూ తన తండ్రి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. మంత్రి సుభాష్ ఆదేశాల మేరకు వాసంశెట్టి సత్యం ఆదివారం గంగుమళ్ల ధర్మయ్య కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించడంతోపాటు, నిత్యవసరాలు బియ్యం, కూరగాయలు, దుస్తులు అందించి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి గృహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయించి, నూతన గృహం నిర్మించుకునేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కష్టంలో ఉన్న తమకు మానవత్వంతో ఆర్థికంగా సహాయం అందించిన మంత్రి సుభాష్ కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కంచుమర్తి బాబురావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ సత్య సాయి సూక్తులు అనుసరణీయం



**కపిలేశ్వరపురం (మనసులో మాట) నవంబర్ 23..** ప్రతీ మానవుడు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు భక్తులకు ప్రభోదించిన సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస లను పాటిస్తూ జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని తహసీల్దార్ జి. శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆదివారం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి వేడుకలను కపిలేశ్వరపురం మండలం లోని అన్ని సాయి భజన కేంద్రాల్లోనూ బాబా 100 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కపిలేశ్వరపురం, అంగర, వల్లూరు, టేకి తదితర గ్రామాల్లో శ్రీ సత్య సాయి భజన మండలి కేంద్రాల్లో గడచిన రెండు రోజులనుండి సేవాదళ్ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు సుప్రభాతం, స్వామి వారి నామ సంకీర్తన లతో గ్రామాల్లో ఊరేగింపు, నిరుపేదలకు అవసరమాయ్యే సామాగ్రి పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలు, బాలవికాస్ విద్యార్థులచే స్వామి సూచించిన సూక్తులు, సేవా కార్యక్రమ వివరాలు చెప్పించుట, అన్న ప్రసాద వితరణ, సాయంత్రం అఖండ భజన, ప్రసాద వితరణలు జరిపారు. ఈ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వ పండుగ గా జరపాలని అదేశాలు రావడం తో మండల స్థాయి అధికారులు ఆయా భజన కేంద్రాలకు వెళ్లి భజనల్లో, పూజా కార్యక్రమాల్లో సేవా కార్యక్రమాల్లోను పాల్గొన్నారు. అందులో భాగంగా ఆదివారం కపిలేశ్వరపురం మండలము వల్లూరు గ్రామములోని భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించగా మండల తహసీల్దార్ జి.శ్రీనివాసు, రెవిన్యూ ఇన్స్పెక్టరు బి.అర్జమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ బి.వరప్రసాద్, షేక్ అబ్దుల్ కరీమ్, గ్రామ రెవెన్యూ అధికారి కె.సత్తిబాబు, పంచాయతీ సెక్రటరీ, వల్లూరు, గ్రామ రెవెన్యూ సహాయకులు, పంచాయతీ సిబ్బంది, వల్లూరి వీరబాబు , గ్రామ %ఙూ% అధ్యక్షులు, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని యున్నారు.

## ఘనంగా గొల్లపల్లి తనయుడి పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన దాట్ల, గంటి, పేరాబత్తుల, చిక్కాల తదితరులు**

**జనసంద్రంగా మారిన రాజీవ్ బీచ్**



**యానాం (మనసులో మాట) నవంబర్ 23..** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తనయుడు గొల్లపల్లి గంగాధర ప్రతాప్ రాణా మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక రాజీవ్ బీచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్, లక్ష్మీ స్నేహ దంపతులు భారీ కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరాభత్తుల రాజశేఖర్, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు తదితరులు హాజరై ప్రతాప్ రాణా కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన వేలాదిమంది అభిమానులకు పసందైన విందు ఇచ్చారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన జనంతో రాజీవ్ బీచ్ జనసంద్రంగా మారింది.



# అలరించిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్యం...

### - గురువు బాబు బాలాజీ



ధర్మవరం నవంబర్ 23 (మనసులో మాట) శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి శిల్పారామంలో శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి సందర్భంగా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలితా నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ , రామ లాలిత్య, శిష్య బృందం 20 మంది పాల్గొని చేసిన నాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గురువు బాబు బాలాజీ మాట్లాడుతూ సాయిబాబా మీద ప్రత్యేకంగా రూపొందించిన సాయి చరితం, పుట్టపర్తి మహత్యం, మొదలైన పాటలకు, భరతనాట్యం ,కూచిపూడి సాంప్రదాయంలో నాట్యములను చేసి అందరినీ ఆకట్టుకున్నాయని తెలిపారు. అనంతరం శిల్పారామం ఏవో ఖాదర్ బాషా నాట్యం చేసిన చిన్నారులకు, ప్రశంసా పత్రాలతో పాటు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గురువులు బాబు బాలాజీ రామ లాలిత్యను ఘనంగా సత్కరించారు.

## కేంద్ర పథకాలతో వలవేసి...

## లక్షలాది రూపాయలు

# బురిడీ

## చెక్కులతో కాలయాపన



విజయనగరం:(మనసులో మాట): నవంబర్::21:: "తాడిని తలదన్నే వాడుంటే...వాడి తలదన్నే వాడుంటాడని" ఇద్దరికి ఇద్దరూ సముజ్జీలే. మీరు నిరుద్యోగులయితే మా చెంతకు రండి అని వేలాది రూపాయల జీతం ఆశజూపి...కేవలం ఒక ఫోన్ నెంబరుతో సంప్రదించి వారిని వలలో వేసుకోవడం వారి స్టయిల్. ప్రభుత్వ పథకాలను ఎలా కాజేయాలో తెలుసుకుని..వాటిని ఆసరాగా చూపి లక్షల్లో దండుకుపోతున్నాడో పెద్దమనిషి. కేంద్ర గ్రామీణ అభివృద్ధిపేరు చెబుతూనే ఒక స్వచ్ఛంధ సంస్థని స్థాపించి...పొడిపొడి అక్షరాలతో దానిని ప్రచారం చేస్తూ వాట్సఆప్‌ల ద్వారా దోచుకోవడం అతని నైజం. అలాగే కొందరు ప్రచార కార్యకర్తలుగా తనవాళ్ళనే.. పెట్టుకుని ఒకటోరెండో ఉచిత బహుమతులు ఇచ్చి ప్రచారం చేయించుకుంటూ ఉంటాడు. నెల్లూరులో మొదలుపెట్టిన వీరి దందా పార్వతీపురం మన్యం జిల్లాల వరకు విస్తరించిందని కొందరు చెబుతున్నారు. తక్కువ మొత్తంలో ఎక్కువ లాభం అనే నినాదంతో పరిచయం మొదలుపెడతాడు. 20 వేలకే అటో..40వేల రూపాయలకే కారు... లక్షన్నర రూపాయలకే ఇల్లు...లేదా వ్యవసాయ పరికరాలు ఇలా చాలా స్కీమ్‌లు వారిలిస్టులో ఉంటాయి. 20వేలు కట్టిన వెంటనే దానిగురించి ఒకటికి రెండుసార్లు సమాచారం కూడా ఇస్తాడు. దాంతో సొమ్ముకట్టిన వాళ్ళు మరో ఇద్దరికి చెబుతారు. అన్ని కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌లే అవి. నెట్‌లో ఉంటాయి. వాటిని చూడమని చెప్పి నమ్మబలుకుతాడు. అంతే! తన సంపాదన రాకెట్ స్పీడ్‌తో పరిగెడుతుంది. నెల్లూరు జిల్లా నాయుడుపేట శివారు ప్రాంతంలో ఒక మహిళ , ఆ ప్రాంత ఎమ్మెల్యే మరదలుగా చలామణి అవుతూ.. రాష్ట్ర కో ఆర్డినేటర్ గా పనిచేస్తుంది. ఆమె ప్రియమైన మాటలతో కారు... మీకు కన్పిస్తుంది. ఆమెను, అక్కడక్కడ వారి బృందాలను ఫోన్ ద్వారా నడిపించే కిలాడి మరొకడు. అతను ఫోన్ లోనే మాట్లాడతాడు .. కనిపిస్తాడు.. కానీ వ్యక్తిగతంగా ఎవరిని కలవని అజ్ఞాతవాసి. సరికధా నెల్లూరు బ్యాంకులో కానీ...తన ఫోన్‌పేలో కానీ సొమ్ముజమచేసే సౌలభ్యాన్ని కల్పిస్తాడు. దాంతో బ్యాంకులోనే కదా! ఎక్కడికి పోతారని చాలామంది భ్రమపడుతుంటారు. గ్రామీణాభివృద్ధి పేరుతో గ్రామాల్లో బృందాలని పంపిస్తాడు. వీరిని కాస్త పదవతరగతి చదివిన వాళ్ళతోనే 20వేలు...30వేలు ఇస్తామని పనిచేయించుకుంటాడు. అనుమానం ఉన్నవాళ్ళు ఐడి కార్డు అడిగితే మర్నాడు వారిని ఉద్యోగం చేయవద్దని తొలగిస్తాడు. పాపం! పదిరోజులో నెలరోజులో చేసి వారు మోసపోతుంటారు. ఇక అక్కడితో ఆగేదేలేదని...తక్కువ ధరకు కార్లు కూడా ఇస్తాడు... అనకాపల్లికి చెందిన ఒక వ్యక్తి దగ్గర దగ్గర వేలాది రూపాయలు నొక్కి ఒక కారు పంపించాడు. నిజమే! కారు వచ్చిందన్న ఆనందంలో తాను రోడ్లపై షికారు చేస్తుంటే ఒకరోజు ఆ కారుని ఫైనాన్స్ కంపెనీవాళ్ళు వచ్చి సీజ్ చేశారు. దానిమీద రుణం ఉందని వాయిదాలు కట్టలేదని పట్టుకుపోయారు. దాంతో లబోదిబోమని పోలీసుల చెంతకు చేరాడు. ఇక ఎందరో పాత్రికేయులను కూడా ఇలా ముంచిన సంఘటనలు నెల్లూరు సంస్థ అధ్యక్షురాలు..కో-ఆర్డినేటర్ ఇంటిముందు కనిపించాయి. వాళ్ళు ఆమెను నిలదీస్తుంటే చివరికి ఆమెతో పాటు సదరు షాడో దోపిడీదారుడుకూడా స్విచ్ ఆఫ్ చేశాడు. ఇదిలావుండగా ఒక వ్యక్తికి బకాయి పడటంతో గట్టిగా ప్రశ్నించేసరికి తనకు రావలసిన 20వేలకు బదులు 6లక్షల 50వేల చెక్కు పంపించాడు. నాకు అంతెందుకు నాకురావలసినది ఇవ్వండి చాలు అని చెప్పగా ఆచెక్కును నెల్లూరు కెనరాబ్యాంకులో మార్చుకోండి ఫర్వాలేదు..మిగతాది మీకు సాయం చేస్తున్నాని చెప్పాడు. అయితే ఆ వ్యక్తి వాకబు చేయగా అక్కడ ఏ స్వచ్ఛంధ సంస్థ అలా చేయటం లేదని తెలిసింది. దాంతో చెక్కు నఖలు పంపించారు. అసలు చెక్కు పంపించండి చెప్పటంతో మరి ఉలుకూ..లేదు..పలుకూ లేదు. దాంతో పదిరోజుల తర్వాత ఆ చెక్కు కూడా మారదని తెలియటంతో మౌనం వహించాడు. ఇలాంటి ఘరానా నేరస్థుడు ఒకసారి తన కార్యాలయం మదరాసు అని..ఒక సారి నెల్లూరు, మరోసారి బెంగుళూరని అని చెబుతుంటాడు. గత 2నెలలుగా వారి గురించి వాకబు చేసినా ఇంతదాకా ఆచూకీ తెలియకపోవటంతో దగాపడ్డ బాధితులు ఏంచేయాలో తెలియక పాత్రికేయులను ఆశ్రయించారు. నిజానికి నెల్లూరు కెనరా బ్యాంకులో అతని ఎకౌంటు ఎవరిపేరుమీద ఉంది. నిజానికి ఆ స్వచ్ఛంధ సంస్థ ఉందా...అక్కడ డిఆర్‌డిఏకు ఈ విషయాలు తెలియవా? ఈ సంస్థకు ఆడిట్ అయిందా లేదా?..జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎవరు సభ్యులుగా సంస్థ రిజిస్ట్రేషన్ అయింది. ఇవి బేతాళప్రశ్నలుగా మిగలకుండా ఈ తరహా నేరాలను కూడా దర్యాప్తు చేయాలని పలువురు కోరుతున్నారు. ఇంతకీ ఈ సొమ్ము అంతా ఆ కిలాడి ప్రసాదరెడ్డి పేరుమీద ప్రసాదంగా సమర్పణ అవతున్నాదని తెలిసింది. ఇటీవల కొందరు బాధితులు ఆ కో ఆర్డినేటర్ ఇంటికి వెళ్ళగా తాళం వేసుంది. లేడీ, కిలాడి ఇద్దరి నెంబర్లు స్విచ్ఛాఫ్ కావడంతో లక్షలాదిగా డబ్బులు కట్టిన అభాగ్యులు లబోదిబోమంటున్నారు. ఎవరిని ఆశ్రయించాలో.. అర్థం కాక తలపట్టుకుంటున్నారు. కొందరు మాత్రం పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. ఈ కథ ఏమలుపులు తిరుగుతుందో చూడాల్సిందే!



### పుట్టపర్తి బాబా ప్రపంచానికే

## ఆదర్శ భగవంతుడు

### - కాకుమాని విద్యాసాగర్

**ధర్మవరం నవంబర్ 23 (మనసులో మాట)** పుట్టపర్తి బాబా ప్రపంచానికే ఆదర్శ భగవంతుడు అని శ్రీ సత్య సాయి సేవ సమితి -2, సుబ్బదాససత్రం నిర్వాహకులు కాకుమాని విద్యాసాగర్, సాంబశివుడు, వెంకటేశులు, లక్ష్మీనారాయణ ,శేషాద్రి, వినోద్, నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పుట్టపర్తి బాబా శత జయంతి వేడుకల్లో సందర్భంగా శుభదాసు శతములో ఉచిత వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో 250 మంది రోగులకు వైద్యులచే వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశామని వారు తెలిపారు. అదేవిధంగా 2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

### పేద ప్రజలకు వైద్యం చేయుటలోనే

## నిజమైన సంతృప్తి ఉంది

### - క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి)



ధర్మవరం నవంబర్ 23 మనసులో (మాట) పేద ప్రజలకు వైద్యం చేయుటలోనే నిజమైన సంతృప్తి ఉంది అని క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి ) తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణము 117వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి 285 మంది రోగులు పాల్గొనడం జరిగిందని, వారందరికీ నిష్ణాతులైన వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఒక నెలకు సరిపడు. మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. శిబిరా దాతలుగా కీర్తిశేషులు గూడా నారాయణస్వామి జ్ఞాపకార్థం భార్య గూండా లక్ష్మమ్మ వీరి కుమారుడు గూండా నాగరాజు ,అరుణ (సిద్ధి )రాజేష్ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. తొలుత వారి పేరిటైనా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి ఒక్కరికి షుగరు, బీపీ పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప,డాక్టర్,వెంకటేశ్వర్లు, డాక్టర్, జైబీ పునేత ,డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ విట్టల్, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ విట్టల్ , డాక్టర్ ప్రణయ్ , డాక్టర్ వినయ్ లు వైద్య పరీక్షలతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యమే మహా లక్ష్యము అని తెలిపారు. ప్రతినెలా నిర్వహించే ఈ శిబిరానికి పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందనాదంచిన్ని కృష్ణ, ఎలివేల రాధాకృష్ణ, మామిళ్ళ అశ్వత్ నారాయణ, పెద్దకోట్ల భాస్కర ,పెద్దకోట్ల విజయ్, కా చర్ల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షిరిడి సాయిబాబా వార్షికోత్సవం



**ధర్మవరం నవంబర్ 23 (మనసులో మాట )..** షిరిడి సాయిబాబా 20వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ధర్మవరం పట్టణంలోని యశోద స్కూల్ సమీపంలో ఉన్న శిరిడి సాయిబాబా దేవాలయం 20వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఆలయ ధర్మకర్త సంజీవప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం ప్రత్యేకంగా శిరిడి సాయిబాబా కు పంచామృత అభిషేకాలు కుంకుమార్చన శ్రీ వైష్ణవ శ్రీనివాసులు అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటు అన్నప్రసాద వితరణ ఉపయోగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మి చెన్నకేశవ పురంలోని భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి..

#### ప్రిన్సిపాల్ సురేష్ బాబు



**ధర్మవరం నవంబర్ 23 (మనసులో మాట)** పట్టణంలోని తారకరామాపురం (గుట్ట కింద పల్లి) లోగల పాలిటెక్నిక్ కళాశాల యందు ఈనెల 26వ తేదీ ఉదయం 9గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, జిల్లా నైపుణ్య అధికారి బి. హరికృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 10 కంపెనీలు ఉద్యోగములు కొరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి నుండి డిగ్రీ అండ్ పీజీ పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులు అని తెలిపారు. నెలకు 15000 నుండి 25వేల రూపాయల వరకు జీతం ఉంటుందని తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన వారు పెనుకొండ ,కడప ,పాలసముద్రం, అనంతపురం బెంగళూరులలో ఉద్యోగం చేయవలసి ఉంటుందని తెలిపారు. జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు ఆధార్ కార్డు విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9182288465 సంప్రదించాలని తెలిపారు.

### ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా

# యూపీఎస్సి సివిల్స్ కోచింగ్

- దరఖాస్తు కి ఆఖరు తేది 26.11.2025
- నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి
- అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్, వి.ప్రసన్న వెంకటేష్

**అమరావతి, నవంబర్, 23 :** ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐఏఎస్ వి.ప్రసన్న వెంకటేష్ ఆదివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4 నెలల శిక్షణా కాలంలో (10.12.2025 నుంచి 10.04.2026 వరకు) అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం. ఈ నెల 13 నుంచి 26 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తుకు మరో మూడు రోజులలే మిగిలి ఉన్నందున అభ్యర్థులు త్వరగా చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 30.11.2025 న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తాం. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మరిన్ని వివరాలకు https://apstudycircle.apcfss.in వెబ్ సైట్ ని సంప్రదించాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

